Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 199 విశాఖపట్నం, 20 మే 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

సంక్షేమ వారధులకు సత్కారం



ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసగా మూడో ఏడాది గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చే కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం శ్రీకారం చుట్టారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఉత్తమ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు.

సంక్షేమ సారథులు వాలంటీర్లు, సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారు. ప్రతి నెలా 1న 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్న సైనికులే వాలంటీర్లు, 2..66 లక్షల మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా పేదలకు సేవ చేస్తున్నారు. కులం, మతం ప్రాంతం చూడకుండా అర్హత మాత్రమే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

90 శాతం గడపలకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదు. అమ్మఒడి, ఆసరా, చేయూత, ఇళ్ల పట్టాలు, రైతు భరోసా

(మిగతా 2లో)

2వేల నోట్లు రద్దు

ముంబయి: రూ.2వేల నోట్లపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారులకు రూ.2వేల నోట్లు ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. రూ.2వేల నోట్ల నోట్లను చలామణి నుంచి ఆర్‌బీఐ ఉపసంహరించుకోనుంది.

రూ.2వేల నోట్లు ఉన్నవారు సెప్టెంబరు 30లోగా మర్చుకోవాలని ఆర్‌బీఐ సూచించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపివేశామని ఆఆర్‌బీఐ స్పష్టం చేసింది. దేశంలోని 19 ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో రూ. 2వేల నోట్లు మార్చుకునే సౌలభ్యం కల్పిస్తున్నట్లు పేర్కొంది.

ఒక విడతలో రూ.20వేల చొప్పున మాత్రమే మార్చుకునేందుకు వెసులుబాటు కల్పించారు. డిపాజిట్ విషయంలో ఎలాంటి నిబంధనలు విధించలేదు.

ఎర్త్ సైన్స్ శాఖ మంత్రిగా కిరణ్ రిజిజు

కేంద్ర న్యాయ శాఖ నుంచి తనను తప్పించడంపై మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. రెండేళ్లుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఉన్న రిజిజును గురువారం తొలగించి అర్జున్ రామ్ మేఘ్వాల్ కు ఆ బాధ్యతలు కట్టబెట్టడం తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ ఎంపీ కిరణ్ రిజిజుకు ఎర్త్ సైన్సెస్ శాఖ బాధ్యతలు కేటాయించారు. న్యాయమూర్తుల నియామక కొలీజియం వ్యవస్థపై, రిజర్వ్డ్ జడ్జీలపై ఆయన చేసిన విమర్శలు, పలు కేసుల్లో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్పులు రావడం తదితర అంశాలు రిజిజును తప్పించడానికి కారణమై ఉంటాయన్న ప్రచారం నడుస్తోంది. ప్రతిపక్షాలు కూడా దీనిపై విమర్శలు గుప్పించాయి. దీంతో కిరణ్ రిజిజు ఈ అంశాలన్నింటిపై స్పందించారు.

శుక్రవారం ఎర్త్ సైన్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడారు. న్యాయ శాఖ నుంచి కొత్త శాఖకు తనను మార్చడం అన్నది శిక్ష విధించడం కాదన్నారు. ప్రభుత్వం ప్రణాళిక మేరకే ఇది చేసినట్టు చెప్పారు. న్యాయ శాఖపై మీడియా వేసిన ప్రశ్నలకు స్పందించలేదు. ప్రతిపక్షాల విమర్శలకు స్పందించారు. "ప్రతిపక్షం నన్ను తప్పకుండా విమర్శిస్తుంది. నాకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మాట్లాడడం కొత్తేమీ కాదు. నన్ను మార్చడం అన్నది శిక్షించడం కాదు. ఇది ప్రభుత్వ ప్రణాళిక. ప్రధాని మోదీ దార్శనికత"అని రిజిజు స్పష్టం చేశారు.

మరోవైపు న్యాయ శాఖ బాధ్య

(మిగతా 2లో)

సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా విశ్వనాథన్

న్యూఢిల్లీ: ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు సీనియర్ అడ్వొకేట్ కేవీ విశ్వనాథన్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్.. వారితో ప్రమాణం చేయించారు.

సుప్రీంకోర్టులో పని చేయాల్సిన మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 34. ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ ఎం ఆర్ షా.. ఇటీవలే పదవీ విరమణ చేశారు. దీనితో ఈ సంఖ్య 32కు పడిపోయింది. వారిద్దరి ఖాళీలను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, కేవీ విశ్వనాథన్‌తో భర్తీ చేసింది సుప్రీంకోర్టు.

జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా బదిలీ చేస్తూ, సీనియర్ అడ్వొకేట్ కేవీ విశ్వనాథన్‌ను న్యాయమూర్తిగా ఎలివేట్ చేస్తూ ఇటీవలే సుప్రీంకోర్టు

(మిగతా 2లో)

వ్యర్థాల తొలగింపు విషయంలో కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారము): చెత్త పోగులు తొలగింపులో అలసత్వం ప్రదర్శించరాదని జీవీఎంసీ కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రెండవ జోన్ లోని 5, 7 వార్డులలో శ్యాంనగర్ కోలనీ, స్వతంత్ర నగర్, మల్లయ్య నగర్, ఆర్టిసి కోలనీ తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో అధికంగా చెత్తపోగులు కనిపిస్తున్నాయని, రోడ్లు స్వీపింగ్ సరిగా చేయడం లేదని వెంటనే చెత్తపోగులు ఎత్తించి రోడ్లను శుభ్రపరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. శ్యాంనగర్ కోలనీ బాలుర వసతి గృహం వద్ద అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయని అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు ఉదయం 6.00 గంటల నుండి విధులలో ఉండాలని, పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికుల ను నర్సుబాటు చేసి, ఎవ్వరికి నిర్దేశించిన పనులను వారిచే చేయించాలని ఆదేశించారు. ప్రధానంగా కాలువలు, గెడ్డలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని శుభ్రపరచాలన్నారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు పాయింట్ లలో ఉండాలని, వాహనాలు డ్రైరీ తప్పనిసరిగా రాయాలన్నారు. వార్డులలో పందులు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని నిర్మూలించాలని అధికారులు ఆదేశించారు.

డ్రైడే-డ్రైడే సందర్భంగా దోమలు వృద్ధిని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వలు లేకుండా ప్రజలలో అవగాహన కలిపించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు యాంటీ లార్వా మందును

(మిగతా 2లో)

ఆదర్శ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారము): జిల్లాలో ఉన్న ఆదర్శ గ్రామాలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సంసద్ ఆదర్శ గ్రామ యోజన (ఎస్‌వీజెవై) పథకంలో జిల్లాలోని ఆదర్శ గ్రామాలలో ఎంపీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ తో కలసి సమీక్షించారు. ముందుగా పాయకరావుపేట అభివృద్ధికి చేపట్ట వలసిన కార్యక్రమాలను గూర్చి ఎమ్మెల్యే బాబురావు వివరించారు. గొలుగొండ మండలం ఏ ఎల్ పురం (కృష్ణ దేవి పేట), మునగపాక మండలం గణపర్తి, సబ్బవరం మండలం మొగలి పురం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి పనులను గూర్చి చర్చించారు. మాడుగుల గ్రామంలో ఇప్పటివరకు పూర్తిచేసిన పనులు గూర్చి చర్చించారు. కోనా జలాశయంలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు గిరిజనులు వచ్చేందుకు వీలుగా రహదారి నిర్మాణానికి రూ.40 లక్షల ఖర్చు అవుతుందని ఉప ముఖ్యమంత్రి ఓ ఎస్ డి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఏమైనా ఆటంకాలు ఏర్పడినట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే నేషనల్ హైవేస్ రైల్వే శాఖలకు ఎంపీ మాట్లాడతారని చెప్పారు. ఎంపీ ఎమ్మెల్యే గ్రాంట్లు, వివిధ శాఖల గ్రాంట్లను సమన్వయపరిచి నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు.

తరువాత మడేపియాలో జరిగిన కరాటే పోటీలలో బహుమతులు గెలుచుకున్న సబ్బవరం మండలానికి చెందిన సాయి సురేంద్రను ఎంపీ కలెక్టర్ తదితరులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జడ్పీ సీఈవో శ్రీరామ్ మూర్తి, సీపీఓ జి రామారావు, డ్వామా పీడి సందీప్ డిఎంహెచ్వో ఏ హేమంత్, డిపిఓ ఆర్ శిరీష రాణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ పి ఆర్ ఈ ఈ వీరు నాయుడు, ఓ ఎస్ డి పోలి నాయుడు ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

పాత్తులపై పవన్ సూచనలను పరిశీలిస్తున్నాం: జీవీఎల్

ఏపీ మాజీ మంత్రి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే సహించమని హెచ్చరించారు. నేడు గన్నవరంలో సోము వీర్రాజు అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏపీ బీజేపీ నేతలతో పాటు పాల్గొన్న ఎంపీ జీవీఎల్ నరసింహారావు వైసీపీ అవినీతిపై మండిపడ్డారు.

వైసీపీ అవినీతిపై చార్జిషీట్, మోడీ పాలనలో జరిగిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం అజెండాగా నేడు సమావేశం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇక పొత్తు అంశం తాము చర్చించలేదని మరో క్లారిటీ ఇచ్చారు. జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలకు ఎలా వెళ్లాలి అనేది అధిష్ఠానమే నిర్ణయిస్తుంది అని, పవన్ కళ్యాణ్ చేసిన సూచనలపై జాతీయ నాయకత్వం ఆలోచిస్తుందని జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు.

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, అవినీతి, అరాచకాలతో రాష్ట్ర ప్రభుత్వం మునిగి తేలుతుందని జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. వైసీపీ పాలన పై బీజేపీ రాజకీయ యుద్ధం చేయడానికి రెడీ అవుతోందని, ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల పనితీరును చార్జిషీటుగా

(మిగతా 2లో)

జపాన్ జి-7 సమ్మిట్‌కు మోదీ

విజయవాడ, (పీఐబీ): జపాన్ ప్రధాని ఫుమియో కిశిదా ఆహ్వానించిన మీదట జపాన్ అధ్యక్షతన జరిగే జి-7 సమిట్ కు హాజరు కావడం కోసం జపాన్ లోని హిరోశిమాకు ప్రధాని పయనమయ్యారు. ఇండియా-జపాన్ సమిట్‌లో పాలుపంచుకోవడం కోసం ప్రధాని కిశిదా ఇటీవలే భారతదేశాన్ని సందర్శించిన తరువాత మరో సారి ఆయనను కలుసుకోవడం ఆనందదాయకమే కాగలదని ప్రధాని ఆశించారు. భారతదేశం జి-20 కి అధ్యక్షతను వహిస్తున్న ఈ సంవత్సరంలో, జి-7 శిఖర సమ్మేళనాని కి తాను హాజరు కానుండడం మరీ ముఖ్యంగా మహత్వపూర్ణమైందేనని చెప్పారు. తాను జి-7 సభ్యత్వ దేశాలతో మరియు ఆహ్వానాలు అందిన సభ్యత్వ దేశాలతో ప్రపంచం ఎదుటకు వస్తున్నటువంటి సవాళ్లను ఉద్దేశించి సామూహికంగా ప్రసంగించడం ద్వారా సంబంధించిన ఆలోచనలను వెల్లడించడానికి ఉత్సాహంతో ఉన్నానన్నారు. దీనికి తోడు హిరోశిమా జి-7 శిఖర సమ్మేళనంలో పాలుపంచుకొనే కొందరు నేతలతో కలసి ద్వైపాక్షిక సమావేశాలను సైతం తాను నిర్వహించనున్నానన్నారు.

జపాన్ సందర్శన అనంతరం పాపువా న్యూ గినీ లోని పోర్ట్ మొరెస్ బీ ని మోదీ సందర్శిస్తారు. పాపువా న్యూ గినీ కి ఇది ఆయన మొదటి యాత్ర. భారతదేశానికి చెందిన ప్రధాన మంత్రి ఒకరు పాపువా న్యు గినీ ని సందర్శించనుండడం ఇదే మొదట సారి అవుతుంది. 2023 మే నెల 22 వ తేదీ న పాపువా న్యూ గినీ ప్రధాని జేమ్స్ మారాపే తో మోదీ కలసి ఫోరమ్ ఫార్ ఇండియా-పసిఫిక్ ఐలండ్స్ కోఆపరేషన్ మూడో శిఖర సమ్మేళనం (ఎఫ్‌ఐపిసి III సమిట్) కు అతిథిగా వ్యవహరిస్తారు. ఈ ముఖ్యమైనటువంటి శిఖర సమ్మేళనానికి హాజరు కావాలంటూ పంపించిన ఆహ్వానాలను పసిఫిక్ ఐలండ్ కంట్రీస్ (పిఐసి) లోని మొత్తం 14 సభ్యత్వ దేశాలు స్వీకరించినందుకు మోదీ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఎఫ్‌ఐపిసిని 2014 వ సంవత్సరం లో ఫిజి ని సందర్శించిన కాలంలో ప్రారంభించడం జరిగింది. పిఐసి నేతల తో మమ్మల్ని ఒక వేదిక మీదకు తీసుకు వచ్చిన అంశాల పై మాట్లాడాలని ఆశపడుతున్నాను. ఆ అంశాలలో జలవాయు పరివర్తన మరియు సతత అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, ఇంకా శిక్షణ, ఆరోగ్యం మరియు త్రేయస్సు, మౌలిక సదుపాయాల కల్పన, ఇంకా ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలు భాగం గా ఉన్నాయి.

ఎఫ్‌ఐపిసి కార్యక్రమాల కు అదనం గా పాపువా న్యూ గినీ గవర్నర్ జనరల్

(మిగతా 2లో)

విదేశీ ప్రయాణాలపై బాదుడు.. క్రెడిట్ కార్డు లావాదేవీలపై 20% టీసీఎస్

తరచుగా విదేశీ ప్రయాణాలు చేసేవారు.. వేకేషన్ కోసం విదేశాలకు వెళ్లేవారు.. క్రెడిట్ కార్డులను వినియోగిస్తుంటారు. క్రెడిట్ కార్డు ఇచ్చే ఆఫర్లను కూడా వినియోగించుకుంటారు. అయితే.. ఇకపై ఇలా.. తక్కువ ఖర్చుతో విదేశీ పర్యటనలు చేయడం సాధ్యంకాదు. ఎందుకంటే.. ఈ ఏడాది జూలై 1 నుంచి క్రెడిట్ కార్డు లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం 20 శాతం టీసీఎస్ వసూలు చేయనుంది. దీంతో విదేశీ ప్రయాణాలు ఖరీదు కానున్నాయి.

ఏంటి టీసీఎస్?

పన్నుల్లో రెండురకాలు ఉంటాయి. ఒకటి టీడీఎస్ మరొకటి టీసీఎస్. వేతనాలకు సంబంధించి కంపెనీలు డిపాజిట్లకు సంబంధించి బ్యాంకులు తమ వద్దే కోత పెట్టుకోవడాన్ని టీడీఎస్(ట్యాక్స్ డిడక్టడ్ ఎట్ సోర్సెస్) అంటారు. ఇక విదేశీ ప్రయాణాలు అవసరాలకు సంబంధించి బ్యాంకులు మినహాయించే సొమ్ము టీసీఎస్. అంటే.. ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్.

ఉదాహరణకు.. శుభం.. అనే వ్యక్తికి 5 లక్షల పరిమితితో కూడిన క్రెడిట్ కార్డు ఉంది. ఈ క్రమంలో అతను దుబాయ్ పర్యటనకు వెళ్లాలని అనుకున్నాడు. దీనికి సంబంధించిన లావాదేవీలకు ఆయన క్రెడిట్ కార్డును వినియోగించాడని అనుకుందాం. హొటల్ బిల్లులు షాపింగ్ రెస్టారెంట్ క్యాబ్స్ ఇలా.. అవసరాలకు ఆయన తన క్రెడిట్ కార్డు నుంచి 2.5 లక్షల రూపాయలను ఖర్చు చేశాడని అనుకుందాం.

అయితే.. ఈ మొత్తం బిల్లు రూ.2.5 లక్షల పై టీసీఎస్ రూ.50 వేలు (20%) చెల్లించాలి. అంటే.. శుభం ట్రిప్పు మొత్తం ఖర్చు రూ.3 లక్షలు. ఇదిలావుంటే క్రెడిట్ కార్డుల వినియోగంపై.. బ్యాంకులు ఆదనంగా.. కొన్ని పన్నులు వేస్తాయి. ఫారెక్స్ మార్కప్ జిఎస్టీ వంటివి అదనంగా చెల్లించాలి. అంటే.. మొత్తంగా.. శుభం తన విదేశీ పర్యటనకు సంబంధించి 20% టీసీఎస్ చెల్లించాలి. దీనిని క్రెడిట్ కార్డ్ బ్యాంకు.. పాన్కు బదిలీ చేస్తుంది. దీనిని ఆయన ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్స్ సమయంలో ఫైల్ చేసుకునే అవకాశం ఉంది.

అమన్ మల్హోత్రులకు హనీమూన్ ట్రిప్ ప్యాకేజిని బుక్ చేయాలనుకున్నాడు అతను భారతదేశం వెలుపల ఉన్న ట్రావెల్ ఏజెన్సీ నుండి 5 లక్షల వరకు ఆఫర్ (అన్నీ కలిపి) పొందాడు అమన్ క్రెడిట్ కార్డు ఉపయోగించకుండా.. రెబిట్ కార్డ్/క్యాష్/నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించాలనుకున్నాడు. అయితే అమన్ కూడా 20% TCS చెల్లించాలి కాబట్టి అతను చెల్లించాల్సిన మొత్తం ముందస్తు మొత్తం ?5 లక్షలకు బదులుగా ?6 లక్షలు అవుతుంది.

క్రెడిట్ కార్డు ఇండస్ట్రీ పై ప్రభావం..?

ఇన్సినియా మాగ్నస్ రివర్స్ వంటి అనేక ప్రీమియం క్రెడిట్ కార్డు అంతర్జాతీయ లావాదేవీలపై గొప్ప రివార్డ్ పాయింట్లను అందించేవి. కాబట్టి మార్కప్ పన్నుల తర్వాత కూడా విదేశీ ఖర్చులపై రిటర్న్ వాల్యూ చాలా బాగుంది. కానీ ఇప్పుడు ప్రజలు తమ ఖర్చులను తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలి ఎందుకంటే ఖర్చులపై 20% TCS చెల్లించాలి. ఇది జూలై 1 2023 నుండి వర్తిస్తుంది.

పంచాంగం

శనివారం 20-05-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ఠ మాసం

తిథి : శు. పాడ్యమి రా. 08.23
నక్షత్రం : కృత్తిక ఉ. 07.31 వ.
వర్జ్యం : రా. 11.15 ల 01.30 వ.

సాగర తీర స్వచ్ఛతలో అందరూ భాగస్వామ్యం కండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాగర్ తీర స్వచ్ఛతలో స్వచ్ఛంద సంస్థలు, నగర పౌరులు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా భారతదేశం నిర్వహిస్తున్న జి-20లో భాగంగా ఈ నెల 21న తేదీ ఆదివారం ఆర్కే బీచ్ నుంచి వైఎస్ఎస్ వరకు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత జన్ భాగీదారి లో భాగంగా మెగా బీచ్ క్లీనప్ కార్యక్రమం ఉదయం 6.00గంటల నుండి నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యులు, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, జిల్లా యంత్రాంగంచే నిర్వహించబడుతున్నదని, కాపుస నగర పౌరులు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ఎన్జిఓస్, ఆర్డబ్ల్యూఎస్, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

జ్ఞానవాపి మసీదులో సైంటిఫిక్ సర్వే ఆదేశాల నిలుపదల... జాగ్రత్తగా అడుగులు వేయాలన్న సుప్రీంకోర్టు

వారణాసిలోని కాశీ విశ్వనాథుని ఆలయం పక్కన ఉన్న జ్ఞానవాపి మసీదులో లభ్యమైన శివలింగం వయసును నిర్ధారించడానికి సైంటిఫిక్ సర్వే నిర్వహించాలని, కార్బన్ డేటింగ్ తదితర పరీక్షలు జరిపి ఆ ఆకృతి ఏ కాలం నాటిదో తేల్చాలని మే 12న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడం తెలిసిందే. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు నేడు విచారణ కొనసాగించింది.

జ్ఞానవాపి మసీదులో శివలింగానికి శాస్త్రీయ పరీక్షలు జరపడంలో తొందరపాటు వద్దని, ఈ వ్యవహారంలో జాగ్రత్తగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.

అలహాబాద్ హైకోర్టు తీర్పుతో ఎదురయ్యే చిక్కులు ఏవైనా ఉంటే వాటిని నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, తదుపరి విచారణ వరకు హైకోర్టు ఆదేశాల అమలును వాయిదా వేస్తున్నామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, హిందూ పిటిషన్లరకు నోటీసులు జారీ చేసింది.

ఈ ఏడాది ఆరంభంలో వారణాసి లోని ఓ స్థానిక కోర్టు ఆదేశాలతో జ్ఞానవాపి మసీదులో వీడియో సర్వే నిర్వహించగా, శివలింగం రూపంలోని ఆకృతి బయటపడింది. కాగా, సైంటిఫిక్ సర్వే పట్ల మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి అది శివలింగం కాదని, మతపరమైన క్రతువులు నిర్వహించే ఓ ఫౌంటెన్ తరహా నిర్మాణం అని మసీదు కమిటీ వాదిస్తోంది.

(మొదటి పేజీ తరువాయిలు)

సంక్షేమ వారధులకు సత్కారం

వంటి పథకాలను అందిస్తున్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపోయారు. పెన్షన్‌తో పాటు రేషన్ డోర్ డెలివరీ, బియ్యం కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు అదేలా వాలంటీర్ల సేవలు.

ఎవరికక్కడ చోటు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు. 25 రకాల పథకాలను వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు. డీబీటీ ద్వారా రూ.2.10 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందించాం. నాన్ డీబీటీ కలిపితే మొత్తం రూ.3లక్షల కోట్లు అందించాం. ప్రభుత్వంపై నిందలు వేస్తే నిజాలు చెప్పగలిగిన సత్యసారథులు వాలంటీర్లే. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు. మంచి చేశాం కాబట్టే గడపగడపకు వెళ్లగలుగుతున్నాం. వాలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంట.

జగనన్న సైనికులుగా ఉన్నందుకు గర్విస్తున్నాం: వాలంటీర్లు

మా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వాలంటీర్లు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రజల చిరునవ్వులు, ఆశీర్వాదాలే మాకు కొండంత బలం. జగనన్న సైనికులుగా ఉన్నందుకు గర్విస్తున్నాం" అని వాలంటీర్లు అన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం: మంత్రి సురేష్

ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకే సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. చిట్ట చివర కుటుంబానికి సంక్షేమ పథకాలు అందడమే సీఎం లక్ష్యం అన్నారు. వాలంటీర్ల వ్యవస్థకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయని, వరదల సమయంలో వాలంటీర్ల సేవలు అభినందనీయమని మంత్రి ఆదిమూలపు పేర్కొన్నారు.

గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం: మంత్రి ముత్యాల నాయుడు

గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యమైందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రతి గడపకు వెళ్లి వాలంటీర్లు సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్ల కృషి చేసున్నామని మంత్రి అన్నారు.

'వాలంటీర్ల వందనం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు.

విజయవాడ బయల్దేరిన సీఎం జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ బయల్దేరారు. కాసేపట్లో 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రేపు మూడో ఏడాది ఉత్తమ వాలంటీర్లకు అవార్డులు ప్రదానంతో పాటు సత్కరించనున్నారు. వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందజేయనున్నారు.

ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసగా మూడో ఏడాది గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చే కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం క్రేరం చుడుతున్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

తూర్పున సూర్యుడు ఉదయించకుముందే.. ఆదివారం అయినా, పండగైనా, సెలవు రోజైనా.. వర్షం పడుతున్నా.. అవాంతరాలను లెక్కచేయక ప్రతి నెలా మొదటి తారీఖునే వలంటీర్లు చిరునవ్వుతో సామాజిక పింఛన్లు అందజేస్తున్నారు.

తంఛన్‌గా అవ్వాతాతల గడప వద్దకు వచ్చి, తలుపు తట్టి, ఆప్యాయంగా పలకరించి వైఎస్ జగన్ ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లను అందించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించడం, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చేయి పట్టుకొని నడిపిస్తూ, ప్రతి 50 ఇళ్లకు ఒక బిడ్డగా ఉంటూ వైఎస్ జగన్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారు.

లంచాలు, వివక్షకు తావులేకుండా సేవా భావంతో సేవలందిస్తున్న వలంటీర్ చెల్లెమ్మలకు, వలంటీర్ తమ్ముళ్లకు సెల్యూట్ చేస్తూ వారి సేవలను గుర్తించి, ప్రభుత్వం వారికి ప్రోత్సాహకంగా మూడేళ్లుగా ఈ సత్కారం చేస్తున్న విషయం తెలిసిందే.

పనితీరే ప్రామాణికం

ఎవరికికి తావు లేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, పెన్షన్ పంపిణీ, హాజరు, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ కార్డు, రైస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం తదితర అంశాల్లో వలంటీర్ల పని తీరే ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,719 మందికి రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలు అందజేస్తారు. నేడు అందిస్తున్న ఈ సొమ్ముతో కలిపి ఇప్పటి వరకు వలంటీర్లకు వైఎస్ జగన్ ప్రభుత్వం మొత్తం రూ.705.68 కోట్లు పురస్కారాల కోసం వెచ్చించింది.

గ్రామ/వార్డు వలంటీర్లు తమ పరిధిలోని 50-100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నందుకు.. గ్రామ, వార్డు సచివాలయాలకు, ప్రజలకు మధ్య మంచి సంధానకర్తలుగా వ్యవహరించినందుకు, అనిసీతి, వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో సహాయకారిగా వ్యవహరించినందుకు ఈ పురస్కారాలను అందజేస్తాంది.

వరదలు, విపత్తులు, ప్రమాదాల సమయంలో సహాయ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆదుకోవడంతో పాటు 'దిశ' వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు, జగనన్న సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరించి ఎప్పుడు ఏ పథకం అమలవుతుందో ప్రజలకు వివరించి, అర్హులైన వారితో దగ్గరుండి దరఖాస్తు చేయించే సేవా సైనికులైనందుకు ఈ సత్కారం చేస్తాంది.

మే 19వ తేదీ నుండి అన్ని నియోజకవర్గాల్లో పండగ వాతావరణంలో వలంటీర్లకు అవార్డుల ప్రదానం మొదలవ్వనుంది. కనీసం సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

సేవా వజ్ర

సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ.30,000 నగదు బహుమతి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వలంటీర్లకు.. మొత్తంగా 175 నియోజకవర్గాల్లో 875 మందికి సేవా వజ్ర పురస్కారాలు ప్రదానం చేస్తారు.

సేవా రత్న

సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ.20,000 నగదు బహుమతి. ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఐదుగురు చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 10 మంది చొప్పున టాప్%--%1 ర్యాంకు సాధించిన వలంటీర్లకు.. మొత్తంగా 4,220 మందికి సేవా రత్న పురస్కారాల అందజేస్తారు.

సేవా మిత్ర

సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ.10,000 నగదు బహుమతి. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన వలంటీర్లు 2,28,624 మందికి సేవా మిత్ర పురస్కారాలు ప్రదానం చేస్తారు.

సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా విశ్వనాథన్

కొలీజియం ఈ నెల 16వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ సారథ్యంలో జస్టిస్ ఎస్‌కే కౌల్, జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన కొలీజియం పంపించిన ఈ సిఫారసులను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ యథాతథంగా ఆమోదించింది.

దీనితో ఇవ్వాళ వారిద్దరూ న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సొంత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్. 2021 అక్టోబర్ 13వ తేదీన ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపాయింట్ అయ్యారు. కాగా- నేరుగా అడ్వొకేట్ స్థాయి నుంచి నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కేవీ విశ్వనాథన్ పదో వ్యక్తి.

ఆయనకంటే ముందు జస్టిస్ ఎస్ ఎం సిక్రీ, జస్టిస్ ఎస్‌సీ రాయ్, జస్టిస్ కుల్‌దీప్ సింగ్, జస్టిస్ సంతోష్ హెగ్డే, జస్టిస్ రోహింటన్ నారిమన్, జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ లావు నాగేశ్వర రావు, జస్టిస్ ఇందు మల్హోత్ర, జస్టిస్ ఏఎం సిక్రీ, యూయూ లలిత్.. సీజేజా పని చేశారు. జస్టిస్ ఏఎస్ నరసింహా కూడా సీజేజ స్థాయికి వెళ్లే అవకాశం ఉంది. ఇదే జాబితాలో కేవీ విశ్వనాథన్ చేరారు. సీనియారిటీ ప్రకారం.. విశ్వనాథన్ కూడా సీజేజగా పదవీ విరమణ చేస్తారు.

భర్తల్లా తొంగిలిపు విషయంలో కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు

పేచికారీ చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. అనంతరం సీతకొండ వద్ద వైస్ఆర్ వ్యూ పాయింట్ ను సందర్శించి అక్కడ జరుగుచున్న రోడ్డు వైడనింగ్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాత్రులపై పవన్ సూచనలను పరిశీలిస్తున్నాం: జీవీఎల్

రూపొందిస్తున్నామని జీవీఎల్ పేర్కొన్నారు. 145 నియోజకవర్గాల్లో తాము ఛార్జిషీటు రూపొందించామని పేర్కొన్న ఆయన స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలపైన, నాయకులపైన ప్రజాభిప్రాయ సేకరణ చేశామని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని, రాష్ట్రప్రభుత్వ దోపిడిని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని జీవీఎల్ వెల్లడించారు. బిజెపి నేతల పై పోలీసుల దాష్టీకం అమిత్ షా కు వివరిస్తామని, నెల్లూరు జిల్లాలో డిఎస్పి తీరు దారుణం అంటూ జీవీఎల్ నరసింహారావు మండిపడ్డారు. మోడీ తొమ్మిదేళ్ల ప్రగతి పాలన ప్రజలకు వివరిస్తూ నెల రోజుల పాటు కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు నోరు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు బీజేపీఎంపీ జీవీఎల్ నరసింహారావు.

జపాన్ జి-7 సమ్మిట్‌కు మోదీ

సర్ బాట్ డాడే తో, ప్రధాని మారాపే తో మరియు శిఖర సమ్మేళనం లో పాలుపంచుకొనే ఏపనీ కి చెందిన ఇతర నేతల లో కొందరి తో ద్వైపాక్షిక చర్చ జరిపే విషయమై ఉత్సాహపడుతున్నారు.

దీని తరువాత, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీజ్ ఆహ్వానించిన మీదట మోదీ ఆస్ట్రేలియా లోని సిడ్నీ వెళ్తారు. అది మన ద్వైపాక్షిక సంబంధాల ను సమీక్షించడాని కి మరియు ఈ సంవత్సరం లో మార్చి నెలలో న్యూ ఢిల్లీ లో జరిగిన ఒకటో ఇండియా-ఆస్ట్రేలియా వార్షిక శిఖర సమ్మేళనానికి తరువాయి కార్యాచరణ పై చర్చించడానికి లభించే ఓ అవకాశం కాగలదు. ఆస్ట్రేలియా లో సిఇఒల తో, వ్యాపార జగత్ కి చెందిన ప్రముఖులతో కూడా సమావేశమవుతారు. మరి సిడ్నీలో ఏర్పాటు చేసిన ఒక విశిష్ట కార్యక్రమంలో పాల్గొని, అక్కడి భారతీయ సముదాయాన్ని కలుసుకొంటారు.

ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

విజయనగరం: నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, ఈ పథకంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంపై మండలస్థాయి అధికారులు అత్యంత శ్రద్ధ కనబరచి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్లనిర్మాణాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం మార్చి 2024 వరకు మాత్రమే గడువు ఇచ్చినందున వచ్చే ఏడాది మార్చిలో ఇళ్లనిర్మాణానికి గడువు ముగుస్తుందని, యోలోగా నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లులు మంజూరయ్యాయనే విషయాన్ని లబ్ధిదారులకు స్పష్టంచేసి వారితో ఇళ్లనిర్మాణం త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలస్థాయి అధికారులు ఇళ్ల నిర్మాణ లేఅవుట్లను ప్రతి శనివారం హౌసింగ్ డే రోజు సందర్శించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం ద్వారా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఇళ్లనిర్మాణం కోసం లబ్ధిదారులు రుణాలు అవసరమైతే డి.ఆర్.డి.ఏ., లేదా మెప్మా ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గృహనిర్మాణంపై ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, గృహనిర్మాణ సంస్థ డి.ఇ., ఏ.ఇ.లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇళ్ల నిర్మాణంలో ఒక దశ నుంచి మరో దశకు త్వరగా చేరుకోవడంపై చొరవ చూపాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 29,845 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మరో 41 వేల ఇళ్ల నిర్మాణం పూర్తికావలసి వుందన్నారు.

హౌసింగ్ కాలనీల్లో విద్యుత్, లాగునీరు, అప్రోచ్ రోడ్లు వంటి సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా వున్నామని, ఎక్కడ అవసరం వున్నా తెలియజేయాలన్నారు. కాలనీల్లో స్వాగత ద్వారాలు మంజూరైన చోట వాటి నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు.

దివ్యాంగ బాలురకు ఐటీఐ ప్రవేశాలు

రేఖ సంఖ్య : 04/టి.సి.పి.సి. ట్రైనింగ్ / 2023-2024

ఐ.టి.ఐ ప్రవేశాలకు దివ్యాంగ యువత (బాలురు) నుండి ధరఖాస్తుల ఆహ్వానం

2023-2024 విద్యా సంవత్సరమునకు ఈ క్రింది పేర్కొనిన ఐ.టి.ఐ ట్రేడులలో ప్రవేశమునకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అన్ని జిల్లాల దివ్యాంగ యువత (బాలురు) ధరఖాస్తులను తేది. 06-06-2023 లోపు వెబ్‌సైట్ : iti.ap.gov.in ద్వారా సంప్రదించవలసినదిగా శ్రీమతి జె. మాధవి, ప్రాజెక్ట్ ఆఫీసర్, శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం, ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ వారు మరియు గవర్నమెంట్ ఓల్డ్ ఐ.టి.ఐ కన్వీనర్ ద్వారా కోరడమైనది.

క్రమ సంఖ్య	ట్రేడు	సీట్ల సంఖ్య	మిగులు సీట్లు	విద్యార్హత	శిక్షణాకాలం
1)	కార్పెంటర్	24	-	8th పాస్	ఒక సంవత్సరం
2)	షీట్ మెటల్ వర్కర్	20	-	10th పాస్	ఒక సంవత్సరం
3)	వెల్డర్	20	-	8th పాస్	ఒక సంవత్సరం
4)	పెయింటర్ జనరల్	20	-	8th పాస్	2 సంవత్సరాలు

పూర్తి సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

శ్రీమతి జె. మాధవి, ప్రాజెక్ట్ ఆఫీసర్

ప్రిన్సిపాల్ - 7396424319, 9390644039, 8919652004

కావలసిన పత్రములు :

SSC మార్క్స్ మెమో, ఆధార్ కార్డ్, సదరం సర్టిఫికేట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, స్టడీ సర్టిఫికేట్, కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు, EWC సర్టిఫికేట్, ఫోన్ నెంబర్ మరియు ఈ మెయిల్ I.D.

ముఖ్య గమనిక : శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం, బక్కన్నపాలెం, విశాఖపట్నంనందు ITI ట్రేడులలో ప్రవేశం పొందే విద్యార్థులకు ITI ట్రేడులలో శిక్షణతోపాటు కంప్యూటర్ ట్రైనింగ్ ఇవ్వబడును, మరియు ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు, బుక్స్, యూనిఫామ్స్ సమకూర్చబడుతుంది. విద్యార్థుల యొక్క పరీక్ష ఫీజులు కూడా ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ వారు చెల్లించెదరు. కావున దివ్యాంగ యువత (బాలురు) వినియోగించుకోవలసినదిగా కోరడమైనది.

విశాఖ సమాచారమ్

శనివారం 20-05-2023

చిన్న పరిశీలన

మన భారతదేశంలో మొత్తం 4120 మంది ఎమ్మెల్యేలు మరియు 462 ఎమ్మెల్సీలు అంటే మొత్తం 4,582 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

ఒక్కో ఎమ్మెల్యే జీతభత్యంతో కలిపి నెలకు 2 లక్షలు ఖర్చు చేస్తారు.వేరే పదాల్లో నెలకు 91 కోట్ల 64 లక్షల రూపాయలు.

దీని ప్రకారం సంవత్సరానికి సుమారు 1100 కోట్ల రూపాయలన్నమాట.

భారతదేశంలో లోకసభ మరియు రాజ్యసభలో కలిపి మొత్తం 776 మంది ఎంపీలు ఉన్నారు.

ఈ ఎంపీలకు జీతం భత్యంతో కలిపి నెలకు 5 లక్షలు ఇస్తారు.అంటే మొత్తం ఎంపీల జీతం నెలకు 38 కోట్ల 80 లక్షలు.

ఇక ప్రతి సంవత్సరం ఈ ఎంపీలకు జీత భత్యం కింద రూ.465 కోట్ల 60 లక్షలు ఇస్తారు.

అంటే భారతదేశంలోని ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు ప్రతి సంవత్సరం 15 వేల కోట్ల 660 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

ఇది వారి ప్రాథమిక వేతనం మరియు భత్యానికి సంబంధించిన విషయం. వారి నివాసం, జీవనం, ఆహారం, ప్రయాణ భత్యం, చికిత్స,విదేశీ విహారయాత్రలు మొదలైన వాటి ఖర్చు కూడా దాదాపు అదే.

అంటే ఈ ఎమ్మెల్యేలు, ఎంపీల కోసం దాదాపు 30 వేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి.

ఇప్పుడు వారి భద్రతలో మోహరించిన భద్రతా సిబ్బంది జీతాన్ని పరిగణించండి.

ఒక ఎమ్మెల్యేకు ఇద్దరు అంగరక్షకులు మరియు ఒక సెక్షన్ హౌస్ గార్డు అంటే కనీసం 5 మంది పోలీసులు, అంటే మొత్తం 7 మంది పోలీసులు భద్రత కల్పిస్తారు.

7 గురు పోలీసుల జీతం సుమారుగా (నెలకు రూ. 35,000 చొప్పున) రూ. 2 లక్షా 45 వేలు.

దీని ప్రకారం 4582 మంది ఎమ్మెల్యేల భద్రతకు వార్షిక వ్యయం ఏడాదికి 9 వేలకోట్ల 62 కోట్ల 22 లక్షలు.

అదే విధంగా ఎంపీల భద్రత కోసం ఏటా 164 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

జెడ్ కేటగిరీ భద్రతా నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రి భద్రత కోసం దాదాపు 16000 మంది సిబ్బందిని ప్రత్యేకంగా మోహరించారు.

దీని కోసం మొత్తం వార్షిక వ్యయం రూ.776 కోట్లు ఖర్చు.

ఇలా ప్రతి ఏటా దాదాపు 20 వేలకోట్ల రూపాయలు పాలక నేతల భద్రతకు వెచ్చిస్తున్నారు.

అంటే ఏటా కనీసం 50 వేలకోట్ల రూపాయలు రాజకీయ నాయకుల కోసం ఖర్చు చేస్తున్నారు.

ఈ ఖర్చులలో గవర్నర్ ఖర్చులు, మాజీ నాయకులు, పార్టీ నాయకులు, పార్టీ అధ్యక్షుల పెన్షన్, వారి భద్రత మొదలైనవి ఉండవు.

అది కూడా కలుపుకుంటే మొత్తం ఖర్చు దాదాపు 100 బిలియన్ రూపాయలు అవుతుంది.

ఇప్పుడు ఆలోచించండి. మనం ప్రతి సంవత్సరం రాజకీయ నాయకుల కోసం 100 బిలియన్ రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నాము, పేద ప్రజలకు ప్రతిఫలంగా ఏమి లభిస్తుంది?

ఇదా ప్రజాస్వామ్యం?

(ఈ 100 బిలియన్ రూపాయలను మన భారతీయుల నుండి మాత్రమే పన్నుగా వసూలు చేయబడుతుంది.)

ఇక్కడ కూడా సర్జికల్ స్ట్రైక్ జరిగింది. భారతదేశంలో రెండు చట్టాలు చేయాలి.

మొదటిది : ఎన్నికల ప్రచారంపై నిషేధం

నాయకులు టెలివిజన్ ద్వారా మాత్రమే ప్రచారం చేయాలి, ప్రచార ఖర్చు ఒకరికి 10 వెలు మాత్రమే.

రెండవది:- నాయకుల జీతాలు, ఉచితాలు, సబ్సిడీలు మరియు అలవెన్సులపై నిషేధం విధించాలి .

అప్పుడు కనబడుతుంది రాజకీయ నాయకుల్లో సేవ చేసే గుణం, దేశభక్తి ఎవరికి ఎంతుందో

ప్రతి భారతీయుడు ఈ రాజకీయ నాయకుల అనవసర, అంతు లేని ఖర్చు, వ్యయానికి వ్యతిరేకంగా మాట్లాడ

గౌరవనీయులైన ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రికి దయచేసి అన్ని ప్లానింగ్స్ ఆపండి.

ప్రతి పది కిలోమీటర్లకు పార్లమెంట్ హౌస్ లో లాంటి క్యాంటీన్ తెరవండి.

మీకు 29 /-కే ఫుల్ మీల్స్ లభిస్తుంది..

80% ప్రజల కోసం, ఇంటిని నడిపే పోరాటం ముగుస్తుంది..

సిలిండర్, రేషన్ తీసుకురావడం వుండదు. మరియు ఇంటి అడపడుచు కూడా సంతోషంగా ఉంది. చుట్టూ ఆనందం ఉంటుంది. అప్పుడు అందరి మద్దతు, అందరి అభివృద్ధి అంటాం.

అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు 1కి కిలో గోధుమలు బియ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు.

మధ్యతరగతి ప్రజలు తమ సొంత మార్గంలో తమ ఇంటిని నడపాలని ప్రధాన మంత్రి చెప్పనవసరం లేదు.

దయచేసి కష్టపడి సంపాదించిన ఈ సమాచారాన్ని దేశంలోని ప్రతి పౌరునికి అందించడానికి ప్రయత్నించండి.

ఇది అహంకారమా లేక మోసమా....లేక గుర్తాంది పత్యమా?

భారతదేశంలో ఆహార పదార్థాలు అతి తక్కువ ధరకు లభించే ప్రదేశం ఒక్కటే. అదే ఢిల్లీ లో వున్న భారత పార్లమెంట్ లో ని క్యాంటీన్ లో

టీ 1, సూప్ 5.50, పప్పు 1.50, ఆహారం 2.00, చపాతీ 1.00, చికెన్ 24.50, దోస 4.00, బిర్యానీ 8.00, చేప 13.00.

ఈ వస్తువులన్నీ భారత పార్లమెంటు క్యాంటీన్‌లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ పార్లమెంటు సభ్యులకు, ఎంపీ, లకు, అందులో పనిచేసే వారికి మనమందరం కలిసి కష్టపడి సంపాదించిన డబ్బులతో వారికి మనం ఇస్తున్న దాన ధర్మం.

అర్హులకు సంక్షేమం అందజేయడంలో వాలంటీర్ల పాత్రే కీలకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్ వ్యవస్థ కీలకపాత్ర వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వెల్లడించారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో వార్డు, గ్రామ వాలంటీర్ల సేవలకు వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందజేతకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొనగా, జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేఏ చిల్లాన ఎరీనాలో ఉత్తమ సేవలందించిన గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లే కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. గ్రామ, వార్డు వాలంటీర్లు చేస్తున్న సేవలకు ప్రభుత్వం వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామ, వార్డులలో లబ్ధిదారులను గుర్తించడం చాలా రోజులు పడుతుందని వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను గుర్తించడం చాలా సులువు అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అర్హత కలిగిన జాబితా త్వరితగతిన రూపొందించడం జరుగుతుందని, అందుకు ప్రధాన కారణం ఈ సచివాలయ వ్యవస్థేనన్నారు. కోవిడ్ కష్టకాలంలో సర్వేలను నిర్వహించడంలో, రోగులను ఆసుపత్రిలో చేర్పించడంలో వాలంటీర్లు గణనీయమైన సేవలు అందించారని అన్నారు. వాలంటీర్ పదానికి అర్థం చేకూరేలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వాలంటీర్ సేవలు ప్రస్తుతం అందించడమే కాకుండా భవిష్యత్తులో కూడా ప్రజలలో తమ పట్ల ఆదరణ, గౌరవం పెరిగే దిశగా అడుగులు వేయాలన్నారు.

జిల్లాలో గల 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో గాను 9422 మందికి సేవా మిత్ర, 107 మందికి సేవ రత్న, 31 మందికి సేవా వజ్ర, మొత్తం 9,560 మందికి ఉగాది పురస్కారాలు అందించి సత్కరించేందుకు జిల్లా కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4 మండలాల్లో 4 మందికి సేవా వజ్ర, 20 మందికి సేవా రత్న, 872 మందికి సేవా మిత్ర, అలాగే జిల్లాలో ఉన్న 7జోన్లలో 27 మందికి సేవా వజ్ర, 87 మందికి సేవా రత్న, 8550 మందికి సేవా మిత్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు. సేవా మిత్ర (రూ.10,000 నగదు, దృవపత్రం, మెడల్, శాలువా) , సేవారత్న (రూ.20,000 నగదు, దృవపత్రం, మెడల్, శాలువా) , సేవా వజ్ర (రూ.30,000 నగదు, దృవపత్రం, మెడల్ , శాలువా) ఇచ్చి సత్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు అందించే సేవలు చిత్తశుద్ధితో అందించాలని స్పష్టం చేశారు. మండల, జోనల్ స్థాయిలో నేటి నుండి 10రోజుల పాటు ప్రతి సచివాలయము పరిధిలో స్థానిక శాసనసభ్యుల మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు.

జివియంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019 ఆగస్టు నుండి వాలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారు చేసిన సేవలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో ప్రభుత్వం సన్మానిస్తుననట్లు పేర్కొన్నారు. వాలంటీర్ లు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు క్షణాల్లో చేరుటకు, సమాచారం చేరవేయడానికి వ్యవస్థ చక్కగా పనిచేస్తుందని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను ఇతర రాష్ట్రాలు కూడా ప్రశంసిస్తున్నాయని అన్నారు.

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లు గురుతర బాధ్యత పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. సేవ చేయడం వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. మరిన్ని సేవలు అందించాలని ఆమె కోరారు. అంకితం భావంతో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు అందిస్తున్న అందరికీ అభినందనలు తెలియజేశారు.

గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు పేదవారి ఇళ్లకు చేరే విధంగా ఉండాలని, ఆ వ్యవస్థే వాలంటీర్ వ్యవస్థని చెప్పారు. అవినీతిలేని వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని దీనిని కొనసాగించు కోవాలన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవ రత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాలంటీర్లు ఎలాంటి బంధుప్రీతి, పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్ చార్జ్ పూర్ణిమ దేవి, డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీధర్, నెడ్ క్యాప్ వైస్మన్ కె.కె.రాజు, డిసియంఎస్ వైస్ చైర్మన్ పల్లా దిన్న తల్లి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

17 రైళ్లు రద్దు.. ఇంకొన్ని రైళ్లు ఆలస్యం

సికింద్రాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక. ఈనెల 20, 21 తేదీల్లో 17 రైళ్లు రద్దు కాగా.. ఇంకొన్ని ప్రధాన రైళ్ల సర్వీసులు ఆలస్యంగా నడవనున్నాయి. ఆయా రైళ్లకు సంబంధించిన వివరాలను దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో వెల్లడించింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని ఘటికేసర్- చర్లపల్లి స్టేషన్ల మధ్య చర్లపల్లి కోచింగ్ టెర్మినల్ నిర్మాణంలో భాగంగా ఆర్‌యూబీ పనుల దృష్ట్యా పలు రైళ్లను రద్దు/రీషెడ్యూల్ చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

ఆదివారం రద్దయిన 17 రైళ్లు ఇవే..

ఈ నెల 21న (ఆదివారం) వరంగల్ -సికింద్రాబాద్ (రైలు నంబర్ 07757), సికింద్రాబాద్ -వరంగల్ (07462)బీ వరంగల్ - హైదరాబాద్ (07463), హైదరాబాద్-కాజీపేట(07758), కాచిగూడ -మిర్యాలగూడ (07276), మిర్యాలగూడ-నడికుడి(07277), నడికుడి-మిర్యాలగూడ (07973), మిర్యాలగూడ-కాచిగూడ(07974), సికింద్రాబాద్-రేపల్లె(17645), గుంటూరు-విశాఖపట్నం(12747), విశాఖపట్నం-గుంటూరు(12748), హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ (17011), సిర్పూర్ కాగజ్‌నగర్- హైదరాబాద్(17012), సిర్పూర్ కాగజ్‌నగర్ - సికింద్రాబాద్ (17234), సికింద్రాబాద్-గుంటూరు (17202), గుంటూరు- సికింద్రాబాద్ (17201), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్ (17233) రైళ్లు రద్దయినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్. రాకేశ్ వెల్లడించారు.

ఈ రైళ్లు ఆలస్యం

ఈ నెల 20న కొన్ని ప్రధాన రైళ్లు గంట నుంచి 3 గంటల పాటు ఆలస్యంగా నడవనున్నాయి. హౌడా- సికింద్రాబాద్(రైలు నంబర్ 12703) మూడు గంటల పాటు ఆలస్యంగా బయల్దేరనుంది. శనివారం ఉదయం 8.35గంటలకు బయల్దేరాల్సిన ఈ రైలును ఉదయం 11.35గంటలకు రీషెడ్యూల్ చేశారు. అలాగే, భువనేశ్వర్-ముంబయి సీఎస్ఎంటీ(11020) రైలు కూడా మూడు గంటల ఆలస్యంగా నడవనుంది. సాధారణంగా మధ్యాహ్నం 3.20గంటలకు బయల్దేరాల్సిన ఈ రైలు సాయంత్రం 6.20గంటలకు బయల్దేరనుంది. త్రివేంద్రం-సికింద్రాబాద్ (17229) రైలు 2 గంటలు ఆలస్యం కానుంది. ఉదయం 6.45గంటలకు బయల్దేరే ఈ రైలు శనివారం (మే 20న) ఉదయం 8.45గంటలకు బయల్దేరుతుంది. రాత్రి 11.20గంటలకు బయల్దేరాల్సిన విశాఖపట్నం-ముంబయి ఎల్‌టీటీ (18519) రైలు గంట ఆలస్యంగా అర్ధరాత్రి 12.20 నిమిషాలకు బయల్దేరుతుంది. మే 21 (ఆదివారం) రోజు సాయంత్రం 6.50గంటలకు బయల్దేరాల్సిన సికింద్రాబాద్ - మన్మాడ్ (17064) రైలు 3 గంటలు ఆలస్యంగా రాత్రి 9.50గంటలకు బయల్దేరనుంది.

ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపియం పార్టీ మొట్టమొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు ఎస్ రమణ,సి మాణిక్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణపూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టుగా, ఆదర్శనేతగా, అజాతశత్రువుగా పేరుపొందే సుందరయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయుడన్నారు. పార్లమెంట్‌లో మొదటి ప్రతిపక్షనేతగా మన్ననలను పొందారన్నారు. ప్రజా సేవ కోసం పిల్లలే వద్దనుకున్న త్యాగజీవి. దేశంలో ఎలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న నేటి భూర్జువ పార్టీలు సుందరయ్య వంటి మహనీత నిరాడంబరతను, త్యాగనిరతిని అలవర్చుకోవాలన్నారు. తన యావదాస్తిని పార్టీకి ఇచ్చి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శమూర్తి. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపైన, మతోన్మాదానికి వ్యతిరేకంగాను, క్రింది స్థాయి ప్రజల్లో మరిన్ని పోరాటాలను విస్తృతంగా నిర్వహించడమే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం రమణ, తరుణ, జి వి ఎస్ తేజ, కే మనోజ్ సిఐటియు నాయకులు రమణ, వరలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలీసెట్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిర్వహించిన పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్ - 2023) ఫలితాలను 20వ తేది శనివారం విడుదల చేయనున్నామని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఫలితాల విడుదల జరుగుతుందన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి 2023-24 విద్యా సంవత్సరానికి సంభందించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్ - 2023 పరీక్ష నిర్వహించగా 1,43,625 మంది హాజరయ్యా రన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశానికి సంబందించిన వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వివరాలను సైతం అదే రోజు ప్రకటిస్తామన్నారు. ఫలితాలు, ర్యాంకుల వివరాలను ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల అనంతరం https://polycetap.nic.in URL నుండి పొందవచ్చని చదలవాడ నాగరాణి వివరించారు.

ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫొటో ఎపిక్ కార్డుల పంపిణీ, క్రొత్త జిల్లాల్లో ఈవియం గొడౌన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ పై ఎవిద జిల్లాల కలెక్టర్లు తమకు సూచించిన అంశాలపై రూపొందించిన ప్రెజెంటేషన్లు సిఈఓ కు వివరించారు. జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సిబ్బంది డేటా బేస్ ప్లానింగ్ అంశం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రభర్ జైన్, జడ్ పి సిఈఓ ఎన్.వి.వి.సత్యన్నారాయణ, ఇన్ చార్జి డిఆర్ఓ కె.శ్రీరమణి, కుడా విసి కె.సుబ్బారావు, ఆర్డిఓలు బి.వి.రమణ, జె.సీతారామారావు, డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఆదర్శ నేత సుందరయ్యకి ఘననివాళులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకల్లో అగ్రగణ్యులు, అదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిటు కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్ లు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య గారు జీవితం ఎంతో ఆదర్శవంతమైనది ఆయన జీవితం మొత్తం పేదలకే అంకితం చేశారని తెలిపారు, ఆయన వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూములు పంపిణీ చేశారని తెలిపారు, పార్లమెంటులో ప్రతి పక్ష నాయకులు గా ఉంటూ సైకిల్ పై పార్లమెంటు కు వెళ్లి న అతి సామాన్యమైన జీవితాన్ని గడిపిన ఆదర్శ నేత అని కొనియాడారు, పిల్లలు పుడితే ఉద్యమాలలో నిశ్వార్థంగా పని చేయ లేమని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న అభ్యుదయ నాయకులని తెలిపారు ఈ తరం యువకులకు సుందరయ్య గారు జీవితం ఎంతో ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు భరినికల రాము, పిక్కి రాజు, అయినవిల్లి లోవ రాజు, మనబాల బంగార్రాజు, భరినికల చంటి, మనబాల రాజు, మనబాల వీరబాబు, గొసల రాజు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మరసంలో బెల్లం కలిపి తాగితే పొట్ట కొవ్వు కరిగి, సులభంగా బరువు తగ్గుతారు?

నేటి కాలంలో శరీరానికి తగినంత పని ఇవ్వకపోవడం వల్ల చాలా మంది ఊబకాయం మరియు పొట్ట కొవ్వుతో బాధపడుతున్నారు. బరువు పెరగడం చాలా సులభం. కానీ దానిని తగ్గించడం చాలా కష్టం. ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామం ఒకరి అధిక శరీర బరువును తగ్గించడంలో సహాయపడతాయని మనందరికీ తెలుసు. అయినప్పటికీ, కొన్ని పానీయాలు శరీరంలోని జీవక్రియను పెంచుతాయి మరియు శరీరంలో నిల్వ ఉన్న అదనపు కొవ్వులను వేగంగా కరిగించడానికి సహాయపడతాయి, శరీర బరువు మరియు పొట్ట కొవ్వును త్వరగా తగ్గించడంలో సహాయపడతాయి.

కాబట్టి, ఈ రోజు మనం మీ బరువు తగ్గించే లక్ష్యాలను సాధించడంలో సహాయపడే అద్భుతమైన పానీయం గురించి మాట్లాడబోతున్నాం. నిజానికి మన పూర్వీకులు ఈ పానీయాన్ని రోజూ తాగేవారు. అందుకే మన పూర్వీకులు పొట్ట లేకుండా చాలా కాలం ఫిట్‌గా ఉండేవారు. నిమ్మకాయ మరియు తేనె తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను మీరు తప్పక వినే ఉంటారు, అయితే నిమ్మకాయ మరియు బెల్లం నీరు మీ శరీరానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా?

బరువు తగ్గడానికి చాలా మేధోమథనం చేసే వ్యక్తులు, ఈ సులభమైన ఆయుర్వేద రెసిపీ ద్వారా తమ బరువును ఒక్క క్షణంలో తగ్గించుకోవచ్చు. ఈ రోజు మనం అటువంటి పానీయం లేదా ఆయుర్వేద మిశ్రమం గురించి మీకు చెప్పబోతున్నాం, ఇది మీ ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది బెల్లం మరియు నిమ్మకాయ. వీటిని కలిపి తాగడం వల్ల బరువు తగ్గుతారు.

బెల్లం కలిపిన నిమ్మరసం సాధారణంగా మనం నిమ్మరసంలో చక్కెర లేదా తేనె కలిపి తాగుతాం. అయితే నిమ్మరసంలో బెల్లం కలుపుకుని తాగవచ్చని మీకు తెలుసా? ఇది ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటుంది మరియు త్వరగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. మరియు ఈ రకమైన నిమ్మరసం బెల్లం కలిపి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

పానీయం తయారీకి కావలసినవి: నిమ్మరసం - ఒక టీస్పూన్ బెల్లం పొడి - ఒక టీస్పూన్ నిమ్మకాయ యొక్క ప్రయోజనాలు

విటమిన్ సి పుష్కలంగా ఉన్న నిమ్మకాయ బరువు తగ్గడానికి ఒక ప్రసిద్ధ పండు. అదనంగా, ఈ నిమ్మకాయ శరీరంలోని మూలలు మరియు క్రేనీల నుండి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. నిమ్మకాయల్లో ఉండే పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు బరువు తగ్గడానికి మరియు మెయింటెయిన్ చేయడానికి సహాయపడతాయి. మరియు ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలో కొవ్వులు పేరుకుపోకుండా నిరోధించి, చెడు కొవ్వుల స్థాయిని తగ్గిస్తాయి.

బెల్లం యొక్క ప్రయోజనాలు

బెల్లం శరీరం యొక్క జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్ మరియు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ఈ రెండూ చాలా ముఖ్యమైన పోషకాలు. బెల్లం కూడా చక్కెరకు గొప్ప మరియు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. బెల్లం నిమ్మరసంతో కలిపి తీసుకుంటే జీర్ణశయం ఆరోగ్యవంతంగా, శ్వాసకోశం శుభ్రంగా ఉంటుంది.

తయారీ విధానం మరియు ఎప్పుడు త్రాగాలి?

ఒక పాత్రలో ఒక టంబ్లర్ నీరు పోసి వేడి చేయండి. తర్వాత బెల్లం వేసి బాగా మిక్స్ చేసి, ఆ తర్వాత నిమ్మరసం వేసి మళ్లీ మిక్స్ చేస్తే డ్రింక్ రెడీ. కాఫీ, టీలకు బదులు ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ డ్రింక్ తాగితే, శరీర బరువు, పొట్ట కొవ్వు త్వరగా తగ్గడాన్ని గమనించవచ్చు.

బరువు తగ్గాలా? ఆకుకూరలు ఇలా తినండి

బరువు తగ్గాలనుకునే వారు వారి డైట్‌లో చేర్చుకోడానికి ఆకు కూరలు అత్యుత్తమమైనవి. ఆకు కూరల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. బరువు తగ్గాలనుకుంటే ఆకు కూరలు బెస్ట్ ఆప్షన్. ఇవి కేవలం బరువు తగ్గడానికే కాకుండా ఇందులోని పోషకాలు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.

1. ఆకుకూరలను తేలికగా ఉడికించాలి: ఆకుకూరలను ఉడికించేటప్పుడు వాటి పోషకాలు తొలగిపోకుండా చూసుకోవాలి. నీటిలో ఉడికిస్తే ఆ నీటిని పారబోయకూడదు. ఆకుకూరలను ఉడికించడానికి ఉత్తమమైన పద్ధతి ఆవిరపై ఉడికించడం. ఇలా ఉడికించడం వల్ల ఆకుకూరల్లోని పోషకాలు తొలగిపోకుండా ఉంటాయి. స్టైర్ ఫ్రైయింగ్ పద్ధతి కూడా మంచిదే.

2. స్మూతీస్‌కి జోడించుకోవచ్చు: ఆకుకూరల నుండి పూర్తి స్థాయిలో పోషకాలు అందుకోవడానికి స్మూతీస్ గొప్ప మార్గం. మీకిష్టమైన ఆకుకూరలను బ్లెండర్ లో కొన్ని పండ్లు, పెరుగు, పాలు కలిపి స్మూతీస్ గా తయారు చేసుకుని తీసుకుంటే రుచిగా ఉండటంతో పాటు ఆకుకూరల్లోని పోషకాలు శరీరానికి అందుతాయి.

3. సలాడ్ లకు జోడించుకోవచ్చు: సలాడ్స్ లో కూడా ఆకుకూరలు జోడించుకోవచ్చు. బచ్చలికూర, కాలే, పాలకూర లాంటివి సలాడ్‌లకు జోడిస్తే బాగుంటాయి. ఈ సలాడ్స్ లో పండ్లు, గింజలు, విత్తనాలు, డ్రెస్సింగ్ కూడా వేసుకోవచ్చు.

4. ఆకుకూరలతో సూప్‌లు: ఆకుకూరలతో సూప్‌లు కూడా తయారు చేసుకోవచ్చు. వీటిని తీసుకోవడం కూడా చాలా సులభం. భోజనం చేసే ముందు లేదా తర్వాత ఆకుకూరలతో చేసిన సూప్‌లు తీసుకోవచ్చు.

5. శాండ్‌విచ్‌లు, బర్గర్లతో పాటు: శాండ్‌విచ్‌లలో, బర్గర్ల మధ్యలో ఆవిరిపై ఉడికించిన ఆకుకూరలు, లేదంటే పచ్చివి కూడా పెట్టుకుని తినొచ్చు. దీని వల్ల ఆకుకూరల్లోని పోషకాలు సమృద్ధిగా అందుతాయి. ఇతర ఆహార పదార్థాలకు

6. స్టైర్-ఫ్రైస్ తో వండుకోవచ్చు: ఆకుకూరలకు పోషణ, రుచిని జోడించడానికి స్టైర్ - ఫ్రైస్ మంచి మార్గం. ఇష్టమైన స్ట్రై-ఫ్రైస్ వంటకాలకు ఆకుకూరలు జోడించవచ్చు.

ఈ మార్గాల్లో ఆకుకూరలను రెగ్యులర్ డైట్‌లో భాగం చేసుకోవచ్చు. ఇలా ఆకుకూరలు తింటే అందులోని పోషకాలు సమృద్ధిగా అందడంతో పాటు బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఆకుకూరలతో కలిగే అదనపు ప్రయోజనాలు: ఆకుకూరల్లో విటమిన్ ఏ, సి, కె లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కేలరీలు, కొవ్వు తక్కువ. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

పెరుగుతో పాటు పొరపాటున కూడా వీటిని తినొద్దు

పెరుగు ఆరోగ్య ప్రదాయిని. పెరుగులోని మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియ ప్రక్రియకు సహాయం చేస్తుంది. కడుపునిండా పెరుగు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పెరుగు యోని ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.

పెరుగు ఆరోగ్య ప్రయోజనాలు: పాలను తోడు వేస్తే పెరుగుగా మారుతుంది. ఇందులోని ప్రో బయోటిక్స్ అనే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, బరువు తగ్గడంలో కూడా పెరుగు సహాయపడుతుంది. పెరుగు యోని ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.

చేపలు: చేపలు తింటే పెరుగు అస్సలే తినొద్దు. ఎందుకంటే ఇవి రెండూ ప్రోటీన్లతో నిండి ఉంటాయి. జంతువుల ప్రోటీన్ ను వెజ్ ప్రోటీన్‌తో కలిపినప్పుడు వాటిని జీర్ణం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. కడుపు నొప్పి, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి.

నూనె ఆహారాలు: పెరుగును పరాటా, పూరీ వంటి నూనె పదార్థాలతో కలిపి తీసుకోకూడదు. అలా తీసుకుంటే జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీని వల్ల అలసటగా అనిపిస్తుంది. శరీరానికి శక్తి త్వరగా అందదు. అందువల్ల ఈ రెండిటిని కలిపి తీసుకోకూడదని చెబుతారు.

మామిడి: మామిడి వేడి స్వభావాన్ని కలిగి ఉంటుంది. పెరుగు కూలెంట్. ఈ రెండింటిని కలిపితే జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. జీర్ణక్రియ ప్రక్రియలో అసమతుల్యత కలిగిస్తాయి. ఇది చర్మ సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది.

ఉల్లిపాయ: మామిడికాయలాగే, ఉల్లిపాయ కూడా వేడిగా ఉంటుంది. పెరుగును ఉల్లిపాయను కలిపి తింటే కొందరిలో దద్దుర్లు, తామర, సోరియాసిస్ వంటి చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అది చర్మ అలెర్జీలకు దారితీస్తుంది.

పాలు: పాల నుండే పెరుగు తయారవుతుంది. కానీ ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. ఎసిడిటీ, గుండెల్లో మంట, ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. పాల ఉత్పత్తుల్లో కొవ్వు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. వాటి వల్ల ఈ సమస్యలు వస్తాయి.

పచ్చి మామిడి కాయ క్యాన్సర్ నుండి కాపాడుతుంది!

వేసవిలో మామిడి పండ్లను ఇష్టపడే వారు పండిన మామిడి పండ్లను తినడమే కాకుండా పచ్చి మామిడి పండ్లను కూడా పూర్తిగా ఆస్వాదిస్తారు. పండిన మామిడి యొక్క ప్రయోజనాల గురించి మేము ఇప్పటికే చెప్పాము. ఇప్పుడు పచ్చి మామిడి యొక్క ప్రయోజనాల గురించి తెలుసుకోవడం వంతు. భారతదేశంలో అత్యంత ఇష్టపడే పండ్లలో మామిడి ఒకటి. కొంతమంది పచ్చిగా తినడానికి ఇష్టపడతారు, మరికొందరు ఉడికించి తినడానికి ఇష్టపడతారు. పచ్చి మామిడి వివిధ పోషకాల యొక్క అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్ మరియు కెరోటినాయిడ్స్ ఇందులో ఉంటాయి.

ఎండవేడిమిని తట్టుకోవడానికి పచ్చి మామిడిపండ్లు ఒక ఖచ్చితమైన ఔషధం. అమ్ పన్నా అనేది పచ్చి మామిడి పండ్లతో తయారు చేయబడిన తాజా పానీయం, దీనిని వేసవి కాలంలో ప్రజలు తరచుగా వినియోగిస్తారు. పచ్చి మామిడి వేడి స్ట్రోక్ నుండి రక్షించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి యొక్క మంచి మూలం, పచ్చి మామిడి రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. ఎందుకంటే పచ్చి మామిడిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది జీవక్రియను ప్రోత్సహిస్తుంది మరియు బరువును తగ్గించడంలో సహాయపడుతుంది.

పచ్చి మామిడి పండ్లను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు?

1. చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ఇతర పండ్లతో పోలిస్తే, పచ్చి మామిడిలో సహజ చక్కెర పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఉపయోగకరంగా ఉండటానికి కారణం ఇదే. దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవచ్చు.

2. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయకారిగా ఉంటుంది: పచ్చి మామిడి పండ్లను తినడం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే రోగనిరోధక శక్తిని పెంచే అవసరమైన పోషకాలు ఇందులో ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఒక కప్పు పచ్చి మామిడి రసం మొత్తం రోజువారీ విటమిన్ ఎలో 10 శాతం అందిస్తుంది. పచ్చి మామిడి పండ్లలో కూడా విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.

3. గుండె ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటుంది: పొటాషియం మరియు మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు మామిడిలో ఉంటాయి, ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో మరియు రక్త ప్రవాహాన్ని నిర్వహించడంలో సహాయపడతాయి. ఈ పోషకాలు మీ రక్త నాళాలను విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అంతే కాకుండా తక్కువ రక్తపోటు సమస్యను కూడా దూరం చేసుకోవచ్చు. పచ్చి మామిడిలో కూడా మాంగిఫెరిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది అటువంటి సూపర్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, పచ్చి మామిడిపండ్లు రక్తంలో ఉండే కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ మరియు ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

4. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది: పచ్చి మామిడిలో ఉండే పాలీఫెనాల్స్ కారణంగా, ఈ పండు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులతో కూడా పోరాడుతుంది. పచ్చి మామిడి పండ్లలో యాంటీ కార్సినోజెనిక్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, పాలీఫెనాల్స్ లుకేమియా, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్ మరియు రొమ్ము క్యాన్సర్ వంటి వివిధ క్యాన్సర్ కణాలు పుట్టకుండా నిరోధిస్తాయి.

5. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మామిడిలో ఆమైలేస్ అని పిలువబడే జీర్ణ ఎంజైమ్‌లు ఎక్కువగా ఉంటాయి, ఇవి పెద్ద ఆహార అణువులను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, వాటిని సులభంగా గ్రహించేలా చేస్తాయి. అవి సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లను మాల్టోస్ మరియు గ్లూకోస్‌గా వంటి సాధారణ చక్కెరలుగా మారుస్తాయి.

6. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడం చాలా ముఖ్యం. మామిడిలోని ముఖ్యమైన పోషకాలు శరీరం యొక్క నిర్విషీకరణ ప్రక్రియకు సహాయపడతాయి. అదనంగా, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది మరియు ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తుంది.

7. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది మామిడి పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల క్యాలరీలు కలపకుండా రుచికరంగా తింటే చాలా బాగుంటుంది. ఈ వేసవి కూరగాయలలో కొవ్వు, కొల్నూర్ మరియు చక్కెర తక్కువగా ఉంటాయి, ఇది అద్భుతమైన చిరుతిండిగా మారుతుంది.

మీరు కూరగాయలు నిల్వ చేయడానికి ప్లాస్టిక్ కంటైనర్లను నివారించాలి



చాలా మంది ప్రజలు ఇప్పుడు మరింత ఆరోగ్య స్పృహ కలిగి ఉన్నారు. వారు తమ రోజువారీ జీవితంలో ఉపయోగించే ప్రతి ఆహార పదార్థానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తారు. అందుకు అనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పోస్ట్ వారి ప్రయోజనం కోసం వ్రాయబడింది.

సాధారణంగా ప్లాస్టిక్ డబ్బాల్లో ఆహార పదార్థాలను నిల్వ చేయకూడదని చాలా మంది చెప్పారు. అయితే ఇది అబద్ధమని చెప్పి తమకు ఇష్టమైన బ్రాండ్‌ను అనుసరించే వారు కూడా ఉన్నారు. అయితే ప్లాస్టిక్ డబ్బాల్లో సేకరించిన ఆహార పదార్థాలను తింటే ఎలాంటి మార్పులు వస్తాయో వివరంగా తెలుసుకోవచ్చు.

చాలా గృహాలు తరిగిన కూరగాయలు, కొబ్బరి మరియు వండిన ఆహారం నుండి మిగిలిపోయిన వాటిని ఫ్రిజ్‌లో లేదా బయట ప్లాస్టిక్ కంటైనర్‌లలో నిల్వ చేస్తాయి. కానీ ప్లాస్టిక్ డబ్బాల్లో ఆహారాన్ని ఉంచడం ఆరోగ్యానికి మంచిది కాదు.

మీరు కూరగాయలు నిల్వ చేయడానికి ప్లాస్టిక్ కంటైనర్లను నివారించాలి, ఎందుకో తెలుసా? మనం ఇంట్లో ఉపయోగించే చాలా ప్లాస్టిక్ కంటైనర్లలో బిస్ఫెనాల్ ఎ ఉంటుంది. ఆహారం ద్వారా మన శరీరంలోకి ప్రవేశించినప్పుడు ఇది విషపూరితంగా పరిగణించబడుతుంది. ఇది అనేక విధాలుగా మనపై ప్రభావం చూపుతుంది. అలాగే ప్లాస్టిక్ కంటైనర్లలో ఉండే 'ఎండోక్రైన్ డిస్రప్టింగ్ కెమికల్స్' శరీరానికి హానికరం. ఇది మన హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది.

కాఫీ లేదా టీ తాగిన తర్వాత మీకు అలసటగా అనిపిస్తుందా? అజాగ్రత్తగా ఉండకు..!! కాబట్టి, మీరు ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని ఉంచినట్లయితే, అది మీ ఆరోగ్యానికి ఎంత హానికరమో అర్థం చేసుకోండి. సాధ్యమైనప్పుడల్లా వండిన ఆహారాన్ని గాజు లేదా స్టెయిన్లెస్ స్టీల్ కంటైనర్లలో నిల్వ చేయడం మంచిది. రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం మంచిది. సాధారణంగా, ప్లాస్టిక్ కంటైనర్లు ఎల్లప్పుడూ బాహ్య రసాయన మార్పులకు గురవుతాయి.

వంట చేసిన తర్వాత వీలైనంత త్వరగా తినడం అలవాటు చేసుకోండి. అవసరమైతే, అది ఒకటి లేదా రెండు రోజులు ఫ్రిజ్లో ఉంచబడుతుంది. అది ఉన్న కంటైనర్ రకాన్ని గమనించండి. తర్వాత తినడానికి సమయం కేటాయించండి మరియు ఆ సమయానికి అవసరమైన వాటిని మాత్రమే వేడి చేయండి. మిగిలిపోయిన వాటిని శీతలీకరించవద్దు. పదేపదే వేడి చేయడం వల్ల ఆహారం నుండి ఎక్కువ పోషకాలను కోల్పోతుంది మరియు వ్యాధికారక కారకాలకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

చిన్న వయస్సులోనే గుండె పోటు ఎందుకు వస్తోంది..?



గుండెపోటు గతంలో వృద్ధుల వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు 30 నుంచి 40 ఏళ్ల యువకులు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. ప్రతి ఐదుగురు రోగులలో ఒకరు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉండటం గమనార్హం. గుండె పోటు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిమ్‌లో గుండెపోటు రావడం, వంటి వార్తలు వస్తున్నాయి.

హఠాత్తుగా గుండెపోటు ఎందుకు వస్తుంది?

హైపర్థ్రోఫిక్ కార్డియోమయోపతి అనేది ఒక వైద్య పరిస్థితి. ఇది జన్యుపరమైన వ్యాధి.ఈ స్థితిలో యువత తరచుగా ఆడుతూ, జిమ్ చేస్తూ గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇది గుండె కండరాలు గట్టిపడటానికి కారణమయ్యే పరిస్థితి.సాధారణంగా ఇది పేలవమైన జీవనశైలి కారణంగా జరుగుతుంది. గుండె కండరాలు మందంగా ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడం కష్టమవుతుంది. గుండె గదుల గోడలు మందంగా, గట్టిపడతాయి. రక్త పరిమాణాన్ని తగ్గిస్తాయి.హైపర్థ్రోఫిక్ కార్డియోమయోపతి పరిస్థితి ఉన్న కొందరిలో లక్షణాలు కనిపించవు. మరికొందరికి వ్యాయామం చేసేటప్పుడు లక్షణాలు కనిపించవచ్చు.

కొందరిలో రక్తనాళం అప్పటికే గట్టిగా ఉన్నప్పుడు లక్షణాలు కనిపిస్తాయి. వారికి సాధారణంగా ఛాతీ నొప్పి లేదా శారీరక శ్రమతో అసౌకర్యం ఉంటుంది. గుండె కొట్టుకోవడం అసాధారణంగా మారుతుంది. విపరీతమైన అలసట ఏర్పడుతుంది. వారు స్పృహ కోల్పోయి ఎక్కడియినా పడిపోతారు. కానీ ప్రతిసారీ జన్యు పరంగా మాత్రమే గుండెపోటుకు కారణం కాదు. ఇతర కారణాలు కూడా ఉంటాయి.

వీరిలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎందుకు ఉంది?

మధుమేహం: మధుమేహం ఇప్పుడు ప్రారంభ గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకంగా అభివృద్ధి చెందుతోంది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీకు గుండె జబ్బులు వచ్చే అవకాశం లేనివారి కంటే 4 రెట్లు ఎక్కువ. అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది.

అధిక రక్తపోటు: ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి , అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది , ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఊబకాయం: మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు, కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో మీ హృదయం కూడా ఉంటుంది. మీరు వేగంగా లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం వల్ల చాలా మంది లావుగా మారతారు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలు తినడం వల్లనే రక్త నాళాలలో తక్కువ సాంద్రత కలిగిన లిపిప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ చేరడం వేగవంతం చేస్తుంది. అందుకే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు , కూరగాయలు మీ ప్లేట్‌లో ఎక్కువ భాగం ఉండేలా చూసుకోండి.

ధూమపానం: యువకులలో గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకం సిగరెట్. ధూమపానం చేయని వారితో పోలిస్తే రోజుకు ఒక ప్యాక్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుంది. సిగరెట్ పొగలోని రసాయనాలు రక్తం చిక్కగా , ధమనుల లోపల గడ్డలను ఏర్పరుస్తాయి.

త్రాగు నీటి బోర్ కి భూమి పూజ

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం తట్టబంద పంచాయతీ పరిధిలోని మోటూరు వారి వీధిలో పంచాయతీ నిధులు 70000 తో త్రాగునీటి బోర్ కు ఈరోజు భూమి పూజ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గోకివాడ చిన రమణ వార్డు మెంబరు మోటూరి జ్యోతి తదితరులు నిర్వహించారు ఈ కార్యక్రమం అనంతరం సర్పంచ్ రమణ మాట్లాడుతూ తీవ్ర తాగునీటి ఎద్దడి ఉన్నందున పంచాయతీ నిధులు నుండి 70000 రూపాయలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ప్రతి వార్డులోనూ త్రాగునీటి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తున్నానని దీంతోపాటుగా పారిశుధ్యం కూడా కృషి చేస్తున్నట్లుగా తెలిపారు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రమణ, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు రోడ్ షోలో చంద్రబాబు ఫోటోతో బనియన్లు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పై శుక్రవారం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు సొంత డబ్బుతో 500 పనువు రంగులో చంద్రబాబు ఫోటోతో ముద్రించిన బనియన్లను పార్టీ శ్రేణులు ద్వారా పంపిణీ చేశారు. ఈ మేరకు పార్లమెంట్ పార్టీ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బనియన్ల పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపల్లి గణేష్ కడిమిశెట్టి నర్సింగరావు, కుప్పిలి జగన్మోహన్రావు, బోడి వెంకట్రావు, పాలిమేర నాయుడు, గుడాల సత్యనారాయణ,పూడి త్రినాథరావు కాంత్రీగుల సత్యనారాయణ,పిల్లూరి రమణబాబు, శిరసపల్లి సత్తిబాబు, పెంటకోట శివరామ్,తిప్పాల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

గంగూలీ భద్రతకు జెడ్ కేటగిరికి అప్‌గ్రేడ్ చేసిన దీదీ ప్రభుత్వం

బీసీసీఐ మాజీ బాస్ సౌరవ్ గంగూలీ సెక్యూరిటీ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది బెంగాల్ సర్కార్. గంగూలీ భద్రతను జెడ్ కేటగిరికి అప్‌గ్రేడ్ చేసింది దీదీ ప్రభుత్వం. టీమిండియా మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీకి భద్రతను పెంచాలని ప్రభుత్వ అధికారి వెల్లడించారు. ఇప్పటి వరకూ గంగూలీకి వై కేటగిరీ సెక్యూరిటీ ప్రొటెక్షన్ ఉండగా.. ఆ గడువు ముగియడంతో.. భద్రతను మరింత పెంచాలని మమతా బెనర్జీ సర్కారు నిర్ణయించింది. ఇకపై గంగూలీకి 8 నుంచి 10 మంది పోలీసులు అన్ని వేళలా రక్షణగా ఉంటారు.

అయితే తనకు భద్రత పెంచాలని గంగూలీ కోరనప్పటికీ.. అతడికి మరింత భద్రత అవసరమని ప్రభుత్వమే భావించినట్లు తెలుస్తోంది. వీఐపీల సెక్యూరిటీ గడువు ముగియడంతో.. సమీక్ష జరిపిన అధికారులు గంగూలీ సెక్యూరిటీని జెడ్ కేటగిరికి పెంచాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు గంగూలీకి స్పెషల్ బ్రాంచ్ నుంచి ముగ్గురు పోలీసు అధికారులు రక్షణ కల్పించగా.. లాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన మరో ముగ్గురు అధికారులు ఆయన నివాసం వద్ద కాపలా ఉంటున్నారు. ఢిల్లీ డేర్‌డెవిల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న దాదా.. మే 21న కోల్‌కతాకు తిరిగొస్తాడు.

కాగా, అప్పటి నుంచి అతడికి జెడ్ కేటగిరీ రక్షణ కల్పించనున్నట్లు బెంగాల్ ప్రభుత్వ అధికారులు తెలిపారు. బెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ సీవీ ఆనంద బోస్, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీకి జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉంది. వెస్ట్ బెంగాల్లో పలువురు మంత్రులకు ఉండే సెక్యూరిటీ ఇక నుంచి గంగూలీకి కూడా ఉండనుంది. సాధారణంగా దాడి జరగొచ్చనే ఇంటెలిజెన్స్ సమాచారం ఉన్నప్పుడు లేదా ముప్పు ఎక్కువగా ఉన్నప్పుడు భద్రతను పెంచుతారు. ఇప్పుడు గంగూలీకి భద్రతను పెంచడాన్ని బట్టి అతడికి ఏదైనా ముప్పు ఉందా..? అనే అనుమానం తలెత్తుతోంది.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

మీ వల్లనే మేం ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నాం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: పేదవానికి కష్టం వస్తే వారి కుటుంభ సభ్యుల కన్నా ముందే వాలంటీర్ కు ఫోన్ చేస్తున్నారని, పేద కుటుంభాల ను స్వంత మనుషుల్లా భావిస్తూ అలుపెరగని సేవలు అందిస్తున్నారని ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. వాలంటీర్లు అంత గొప్ప సేవలు అందిస్తున్నారు కనుకనే ప్రజా ప్రతినిదులమైన మేము ప్రజల్లో ధైర్యంగా తిరగ గలుగుతున్నామని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉప సభాపతి మాట్లాడుతూ గడప గడపకు వెళ్ళేటప్పుడు ప్రజలను కలసి సంక్షేమ పధకాలు అన్నీసక్రమంగా అందుతున్నాయా అని అడిగితే వాలంటీర్ అన్నిటిని అందిస్తున్నారని చెప్తున్నారని, ఎక్కడా ఒక్క రూపాయి కూడా లంచం అనే ప్రసక్తే లేదని , అర్హులైన వారందరికీ అంద జేయడం సంతోషంగా ఉందని వారు చెప్పుండే ఆనందం కలుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను నిజం చేసే సైనికులే వాలంటీర్లని అన్నారు.

వాలంటీర్ ను సక్కరించడమంటే ప్రతి పేదవానిని సక్కరించడమే బి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశం లోని అన్ని రాష్ట్రాలూ మన వాలంటీర్ వ్యవస్థ వైపే చూస్తున్నాయని, ప్రభుత్వ పధకాలను ప్రజల్లోనికి సమర్థవంతంగా తీసుకువెళ్ళడంలో వారి పాత్ర అభినందనీయమని అన్నారు. వాలంటీర్ ను సక్కరించడమంటే ప్రతి పేదవానిని సక్కరించడంగానే భావిస్తున్నామని అన్నారు. కోవిడ్ లో ప్రాణ భయాన్ని లెక్క చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి సేవలను అందించారని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య చక్కటి వారధులుగా నిలుస్తు పారదర్శకంగా పధకాలను అందిస్తున్నారని కొనియాడారు.

వాలంటీర్ సేవలు పరిత్రాత్మకం

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో , వార్డులలో

వారికి కేటాయించిన కుటుంభాలను స్వంత కుటుంభ సభ్యులుగా భావిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పధకాన్నీ అందేలా పని చేసే వాలంటీర్ల సేవలు చారిత్రాత్మకం అని అన్నారు. నవ రత్నాలు అందించడం, ఈ.కే.వైసి చేయడం, సిటిజెన్ అవుట్ రీచ్ లో, డ్రాప్ ఔట్స్ సర్వే, తదితర విధులను తప్పులు లేకుండా చేయడం అభినందనీయం అన్నారు. కోవిడ్ లో ఫీవర్ సర్వే చేయడమే కాకుండా వాక్సినేషన్ , ఇంటింటికి మందుల పంపిణీ, రేషన్ పంపిణీ లో వారి సేవలు వేల కట్టలేనివని పేర్కొన్నారు.

సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల అందజేత

2023 సంవత్సరానికి గాను 9997 మంది గ్రామ వాలంటీర్లకు, 10 కోట్ల 22 లక్షల 90 వేల రూపాయలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ల ఖాతాలకు ఎం.టి.ఆర్. జిల్లాలో జరిగిన సభ నుండి బటన్ నొక్కి జమ చేసారు. వీరిలో జిల్లాకు చెందిన సేవా వజ్ర 36 మందికి గానూ 10,80 ,000 రూపాయలను , సేవా రత్న క్రింద 160 మందికి గానూ 32,00,000 రూపాయలు, సేవా మిత్ర 9801 మందికి 9,80 ,000 రూపాయలను వారి ఖాతాలకు జమ చేసారు. సమావేశం అనంతరం డిప్యూటీ స్పీకర్ , జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెగా వాలంటీర్లకు చెక్కును అందజేశారు. సేవా వజ్ర, సేవా రత్న పురస్కారాలు పొందిన వారికి శాలువా, సర్టిఫికేట్, మెడల్ ను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి లు డా. సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, శాసన సభ్యులు కంబాల జోగులు, శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు, నగర్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ కోలగట్ల శ్రావణి, పలువురు ఎం.సి.పి లు, జెడ్ పి టి సి లు, సర్పంచ్ లు, సచివాలయ స్పెషల్ అధికారి నిర్మలా దేవి, డి పి ఓ శ్రీధర్ రాజ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ పార్కిత్ వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తానూ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఎద్దేవా చేసారు. ట్రైబల్ యూనివర్సిటీ తానే పెట్టెనని కబుర్లు చెబుతున్నరజ్జు, దేశం లో ఎక్కడైనా గిరిజన ప్రబ్లుల్లోనే గిరిజన యూనివర్సిటీ లు ఉన్నాయని, ఈయన గిరిజనులకు దూరంగా, రియల్ ఎస్టేట్ కు దగ్గరగా ఉండే కొత్తవలస లో ప్రతిపాదించారని అన్నారు. మెడికల్ కాలేజ , భోగాపురం ఎయిర్ పోర్ట్ , గురజాడ యూనివర్సిటీ లను ఈ ప్రభుత్వమే తీసుకువచ్చుందని అన్నారు. తారకరామా తీర్థ సాగరానికి అభివృద్ధి చేసింది మేమే నని, మీ హయం లో ఖర్చు చేసి ఉంటె శ్వేతా పత్రాన్ని విడుదల చేయాలని అన్నారు. టిడ్కో ఇళ్ళకు సెంటు స్థలాన్ని ఇచ్చారని, వాటిని కూడా పేదలకు అందించలేకపోయారని నేడు పేదలందరికీ ఇళ్ళు క్రింద రాష్ట్రమంతటా ప్రతి పేదవానికి గృహాన్ని అందిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి కోసం ఉత్తరాలు రాస్తున్నమన్నారని, ఉత్తరాలతో పనులు కావని, పెందుర్తి నుండి అరకు వరకు 4 లైన్ల రహదారిని వేసి రాష్ట్ర హై వే గా ఉన్న రహదారిని నేషనల్ హై వే గా మార్చిన ఘనత మాదేనని అన్నారు. పేదల పక్షాన మీరు లేరని, పెద్దల పక్షాన ఉన్నారని, అధికార దాహం తో ఉన్న చంద్ర బాబుకు వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదని అన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య కు ఘనంగా నివాళి

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలంమేజర్ పంచాయతీ కొత్తకోట కేంద్రంలో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 38వ పుచ్చలపల్లి సుందరయ్య కు ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావు మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల సాగులో ఉన్న భూములకు గిరిజనేతర్లకు పట్టాలు చేసుకుని గిరిజనులను గ్రామం నుండి వెళ్ళగొట్టే ప్రయత్నాలు ఈ మధ్యకాలంలో ముమ్మరంగా సాగుతున్నాయన్నారు.గిరిజన చట్టాలు అమలు చేసిన అధికారులు గిరిజనేతర రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కయి గిరిజనులను భూమి నుండి బలవంతంగా వెళ్ళకొడుతున్నతున్నారు అని

వైయస్సార్ జగనన్న భూ సర్వే భాగం గా సాగులో ఉన్న గిరిజ పేర్లు తీసేసి ఇతరులు సాగులో ఉన్నట్లుగా తప్పుడు రిపార్టులు తయారు చేస్తున్నారున్నారు.రెవెన్యూ అధికారులపై జిల్లా అధికారులు చర్య తీసుకోవాలని రోలుగుంట మండలం పనసలపాడు రెవెన్యూ పరిధిలో గిరిజన భూములు ఆక్రమంగా గిరిజనేతలకు పట్టాలిస్తున్నారన్నారు.చీడికాడ మండలం కోణం పంచాయతీలో గిరిజన భూమి నుంచి అక్రమంగా చెట్లు తొలగిస్తున్నారు. దీనికి అధికార పార్టీ అండదండలతో గిరిజనులపై దౌర్జన్యాలు రాను రాను పెరుగుతున్నాయి.. గిరిజనులకి ROFR పట్టాలు ఇచ్చారు. బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడంతో దళారులు ని ఆశ్రయిస్తున్నారు. దళారులు గిరిజనులు భూములను ఆక్రమించి గిరిజన భూమి నుండి గిరిజనను ని తొలగిస్తూనారు. గిరిజన భూమి రక్షణగా సిపిఎం పార్టీ మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు సింగారపువలసయ్య. పాడి బన్నయ్య పాల్గొన్నారు.

బాల్య వివాహం నిలిపివేత

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం తోటకూరపాలెం గ్రామంలో బాల్య వివాహానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నెల 26 తారీకు బాల్య వివాహం జరుకుందని సమాచారం తో సంబంధించిన అధికారులు అంగనవాడి, ఐసిడిఎస్ సంబంధించినటువంటి అధికారులు సమాచారంతో పోలీసులు, ఆశ అంగన్వాడి, ఇతర వైద్యశాఖ,సంబంధించిన అధికారులతో పెళ్లి వారి ఇంటికి వెళ్లి పెళ్లి కుమార్తెకు మైనార్టీ తీరలేదని ఆమె బాల్య వివాహం చేస్తే చట్టం ప్రకారంగా నేరం అవుతుందని అధికారులు తెలిపారు. ఇరు వర్లాకు సంబంధించినటువంటి పెద్దలతో ఆయా అధికారులు సమావేశం అయ్యారు.ఈ నెల 26న జరగ బోయే వివాహం చట్ట ప్రకారం జరుకకూడదని అధికారులు ఇరు కుటుంబలు కీ తెలిపారు. ఒక వేల చట్టం కీ విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.అమ్మాయికి, అబ్బాయికి యుక్త వయసు వచ్చాక వివాహం చేయాలనీ అప్పటి వరకు వీరిని చదువుకోనివ్వాలని అధికారులు తెలిపారు. పెళ్లి కుటుంబాలు ఇరువురు కూడా పిల్లలు కీ యుక్త వయసు వచ్చే వరకు వివాహం ఆపుతాం అని అధికారులు కీ తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే తమకు సమాచారం అందించాలని కోరారు.

అదానీ గ్రూప్‌కు సుప్రీంకోర్టు కమిటీ క్లీన్ చిట్

దేశీయ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ కు ఇవాళ సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. గతేడాది జర్మనీకి చెందిన హిండెన్ బర్గ్ సంస్థ అదానీ గ్రూప్ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ ఇచ్చిన రిపార్ట్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు కమిటీ.. ప్రాథమికంగా ఎలాంటి తప్పిదాలు జరగలేదని నిర్ధారిస్తూ క్లీన్ చిట్ ఇచ్చింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత రిజైల్ పెట్టుబడిదారుల ప్రయోజనాల్ని కాపాడేందుకు అదానీ గ్రూప్ తీసుకున్న చర్యల్ని సుప్రీంకోర్టు కమిటీ సమర్థించింది.

అదానీ గ్రూప్ ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని, మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నియంత్రణలో వైఫల్యం చెందిందని తేల్చడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు నియమించిన కమిటీ తేల్చిచెప్పింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ ఈ మేరకు అదానీ గ్రూపునకు క్లీన్ చిట్ ఇచ్చింది. సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ తమ ప్రాథమిక దర్యాప్తులో అదానీ గ్రూప్ నుండి ధరల తారుమారు జరగలేదని పేర్కొంది.

రిజిల్ ఇన్వెస్టర్ల ప్రయోజనాలు కాపాడేందుకు అదానీ గ్రూప్ అవసరమైన చర్యలు తీసుకుందని, గ్రూప్ తీసుకున్న ఉపశమన చర్యలు స్టాక్ మార్కెట్లో విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడిందని సుప్రీంకోర్టు వేసిన నిపుణుల కమిటీ పేర్కొంది. అదానీ గ్రూప్ స్టాక్‌లు ఇప్పుడు స్థిరంగా ఉన్నాయని కూడా గుర్తుచేసింది. అదే పార్టీల మధ్య అనేకసార్లు కృత్రిమ వ్యాపార లేదా వాష్ ట్రేడ్‌లకు ఆధారాలు లేవని కమిటీ తెలిపింది. వ్యాపార అవకతవకలు జరిగినట్లు ఆధారాలు లభించలేదని చెప్పింది.

అదానీ గ్రూప్ కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్, సంబంధిత పార్టీల నుండి పెట్టుబడుల విషయంలోనూ ఎలాంటి ఉల్లంఘన కనిపించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ వెల్లడించింది. కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌కు సంబంధించి నియంత్రణ వైఫల్యం కూడా ఏమీ లేదని తెలిపింది. రెగ్యులేటర్ గా సెబీ తన అనుమానాన్ని ఉల్లంఘన ఆరోపణను విచారించే దృఢమైన కేసుగా అనువదించవచ్చని నిరూపించలేకపోయిందని కమిటీ స్పష్టంగా పేర్కొంది.

శ్రీ క్షేత్రంలో విజయలక్ష్మి కి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అప్పలక్కి నమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ విజయలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు అర్చన ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

60 లీటర్లు నాటు సారా పట్టివేత ఒకరు పరారీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధి పూలకండం పొన్నవోలు పంచాయతీ శివారు అర్ కొత్తూరు గ్రామంలో సారావిక్రయాలు జరుగుతున్నయన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామని కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ ఏ. విభూషణ రావు తెలిపారు.రహబాటా చేసేందుకు 60 లీటర్ల సారా సిద్ధంగా ఉండగా తమకు అందిన సమాచారం తో ఈ దాడులు నిర్వహించామని దాడుల్లో ఒక వ్యక్తి పరారయ్యారని అతని కోసం గాలిస్తున్నట్లుగా తెలిపారు.ప్రస్తుతం ఏపీ 31 %వ ఫ్ 5069 నెంబర్ గల బైక్ స్వాదీన పరచుకున్నామని పరారు అయిన వ్యక్తికైపై ఆరా తీస్తున్నామని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్ ఐ తెలిపారు. ఎక్కడ అయినా నాటు సారా తయారు చేసిన, క్రయ విక్రయలు చేసిన తమ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలు గొప్పగా ఉంచుతామని సారా నియంత్రణకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై ఏ. విభూషణ రావు విలేకరులకు తెలిపారు.

రెండు లీటర్లు నాటు సారా స్వాధినం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో రావికమతం పోలీస్ స్టేషన్ పరిధి లో గుడ్డిప గ్రామ పరిధిలో అధికారి అప్పారావు అనే వ్యక్తి అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్నట్లుగా ఆరోపణ రావడంతో రావికమతం పోలీస్ సిబ్బంది దాడులు చేయగా వారి దగ్గర నుండి 2 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు తెలిపారు. నిందితుడు అధికారి అప్పారావు ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఈ సందర్భంగా రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వరరావు తెలిపారు

డైట్‌లో పర్యావరణంకు అనుగుణముగా జీవనశీలి -సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు పర్యావరణ పరిరక్షణ పై అవగాహనా సదస్సు జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే ఉమామహేశ్వరి హాజరయ్యా . ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని , విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ,చెట్లు ,అడవులు ,పచ్చదనం వాటి ని కాపాడుకోవడ%శీ%లో విద్యార్థి దశనుంచి అలవాటు చేసుకోవాలని తెలిపారు .పర్యావరణం కు అను గుణంగా మానవ జీవన శైలి ఉండే విధంగా అందరూ ఉండాలన్నారు . పర్యావరణాన్ని మనము కాపాడితే అది మనలను కాపాడుతుందని ,చెట్లను నరకడం వలన వాతావరణములో అనేక చెడు ప్రభావాలు తలెత్తుతయని కావున ఈ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పారిశ్రామికీకరణ పేరుతో పర్యావరణం కాలుష్యము అవుతుందన్నారు .ప్రతిమనిషి తప్పనిసరిగా చెట్లను నాటాలని సూచించారు.ఈ కార్య క్రమంలో బి టెక్ మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు , ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలుచంద్రబాబు పాలన కోరుకుంటున్నారు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కేకే ఏపి నారాయణరావు అన్నారు. సినగాడిమీనాక్షి ఫంక్షన్ హాల్ లో చంద్రబాబు నాయుడుకు అనకాపల్లి త్రి నూ కాంబిక అమ్మవారి చిత్రపటాన్ని డాక్టర్ నారాయణరావు అందజేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావానేది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నారాయణ రావు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పిలి జగన్, బోడి వెంకట్రావు చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

పట్టణమంతా పసుపు జెండాల రెపరెపలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలు భాగంగా అనకాపల్లి వస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం కలిగేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. స్థానిక సుంకర మెట్ట జంక్షన్ వద్ద నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు దారి పొడవునా చంద్రబాబుఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణమంతా పసుపు మయం చేశారు. ప్రధాన కూడలిలలో భారీ ఎత్తున చంద్రబాబు కటౌట్లను ఏర్పాటు చేశారు. ఎన్టిఆర్ విగ్రహం వద్ద పసుపు జెండాలతో జంక్షన్ అందంగా తీర్చిదిద్దారు. నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద జరుగు బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఏర్పాట్లను పరిరక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాశవికంగా ప్రాణాలు తీసిన 'గుంపు'

'తీసుకున్న డబ్బులో కొంత తిరిగిచ్చేస్తా. నేను చెప్పిన చోటికి వెళ్తే మావాళ్లు డబ్బులిస్తారు...' ఇదీ అతను పంపిన సందేశం. ఆమె అది నిజమేనని నమ్మారు. బిడ్డను వెంటబెట్టుకుని కనిగిరి వెళ్లారు. చిన్నాన్న ఇంటిలో అతన్ని వదిలి.. పామూరు బస్టాండ్ వద్దకు చేరారు. కాసేపటి తర్వాత కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే.. ఇదిగో వచ్చేస్తున్నా అని చెప్పారు. ఆ తర్వాత కాసేపటికే ఫోన్ రింగవుతున్నా అటువైపు నుంచి ఎలాంటి సమాధానం లేకపోయింది. దీంతో చిన్నాన్న నాగిరెడ్డి కంగారు పడ్డారు. అన్న సుధాకర్‌రెడ్డికి విషయం చెప్పారు. స్నేహితుల్ని విచారించినా ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. చివరికి అత్యంత దయనీయ స్థితిలో రహదారి పక్కన ఆమె మృతదేహం కనిపించింది. స్వగ్రామం అయిన వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడు నుంచి కనిగిరికి కుమారుడితో కలిసి వెళ్లిన రాధ.. అనంతరం తమ ఊరికి సమీపంలోనే విగతజీవిగా మారారు.

... ఆర్థికంగా ఆసరా ఇద్దామనుకుంటే..: హత్యాదంతంలో అందరి దృష్టి అదే మండలంలోని సమీప గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డి అలియాస్ చినకాశయ్య వైపే చూపిస్తున్నాయి. కాశిరెడ్డి, రాధ చిన్నతనం నుంచి ఒకే పాఠశాల, ఒకే కళాశాలలో చదివారు. మంచి స్నేహితులు. తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన మోహన్ రెడ్డితో రాధకు వివాహమైన తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు. అప్పటికే హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న కాశిరెడ్డి వీరికి కుటుంబ స్నేహితుడిగా మసిలేవాడు. హైదరాబాద్‌లో తాను పనిచేస్తున్న కంపెనీ కాశిరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో తనకోక ప్రాజెక్టు ఆలోచన ఉందని.. అందుకు డబ్బు అవసరమని రాధ, మోహన్‌రెడ్డి దంపతులును నమ్మించాడు. దీంతో స్నేహితుడికి ఆర్థికంగా, హార్థికంగా దన్నుగా నిలిచి నిలుద్దామని భావించారు. రూ.80 లక్షల చరకు అతనికి అప్పుగా ఇచ్చి స్నేహధర్మం పాటించామనే అనుకున్నారు.

ఆ తర్వాత చాన్నాళ్లపాటు కాశిరెడ్డి తాను తీసుకున్న నగదును తిరిగివ్వలేదు. ఇదిగో అదుగో అంటూ కాలం గడిచేస్తూ వచ్చాడు. అప్పుగా ఇచ్చిన నగదును తిరిగి తీసుకోవడం కోసం రాధ, ఆమె భర్త కలిసి కాశిరెడ్డిని పలుమార్లు సంప్రదించారు. అయినా పెద్దగా ఫలితం లేకపోయింది. ఈ నెల 11న తమ గ్రామంలో నిర్వహించే చౌడేశ్వరీ దేవి ఉత్సవంలో పాల్గొనడానికి ఇద్దరు పిల్లలతో రాధ స్వగ్రామమైన జిల్లెళ్లపాడు వచ్చారు. ఈ సమయంలో ఆమెకు కాశిరెడ్డి నుంచి ఓ సందేశం అందింది. తాను చెప్పిన చోటికి వస్తే కొంత నగదు ఇస్తాననేది సారాంశం. దీంతో బుధవారం సాయంత్రం సుమారు అయిదు గంటల సమయంలో చిన్న కుమారుడితో కలిసి ఆమె కనిగిరి చేరుకుంది. అక్కడ చిన్నాన్న ఇంటిలో కుమారుడిని విడిచి పెట్టారు. ఆ తర్వాత చిన్నాన్న బండిపై పామూరు బస్టాండ్ వద్ద దిగబెట్టారు. అనంతరం కొద్ది గంటలకే ఆమె విగతజీవిగానే మారారు. పోలీసులు రాధ చరవాణిని స్వాధీనం చేసుకుని విశ్లేషిస్తున్నారు.

. అర్ధరాత్రి గుర్తించిన కానిస్టేబుల్: సుమారు ఏడు గంటల తర్వాత రాధ అదృశ్యమయ్యారు. ఫోన్ రింగవుతున్నా స్పందించటం లేదు. దీంతో కుటుంబీకులు కనిగిరిలో ఆమె స్నేహితులు, బంధువులను ఆరా తీశారు. ఎక్కడా ఆచూకీ లేకపోవడంతో రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో కనిగిరి పోలీసులను సంప్రదించినట్టు సమాచారం. పోలీసులు ఆమె ఫోన్ లొకేషన్ తీసి జిల్లెళ్లపాడు సమీపంలో ఉండని చెప్పినట్టు తెలిసింది. స్వగ్రామానికి సమీపంలోనే ఉండని తెలియడంతో ఆమె ఇంటికి చేరుకుని ఉంటుందని భావించారు కాబోలు. అర్ధరాత్రి దాటినా ఆమె ఆచూకీ లేదు. ఆ క్రమంలో వెలిగండ్ల పోలీసు కానిస్టేబుల్ ఒకరు అర్ధరాత్రి సుమారు 1.30 గంటల సమయంలో ఒక మృతదేహాన్ని రోడ్డు పక్కన గుర్తించారు. ఆ తర్వాత ఆమెను రాధగా గుర్తించారు.

రాధను ఎవరు హత్య చేశారనేది మిస్టరీగా మారింది. కేతిరెడ్డి కాశిరెడ్డి పాత్రపై ఇప్పటికే పోలీసులు ఒక అంచనాకు వచ్చినట్టు సమాచారం. రాధను అత్యంత క్రూరంగా, పాశవికంగా హత్య చేశారనేది ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆమె కాళ్ల పైనా, ఛాతీ పైనా కారుతో తొక్కించి అత్యంత ఘోరంగా హింసించిన ఆనవాళ్లను గుర్తించారు. శరీరంపై రాళ్లతో తీవ్రంగా దాడి చేశారు. బండరాళ్లతో మోది, సిగరెట్లతో కాల్చి హత్య చేసినట్టు నిర్ధారించుకున్నారు. ఈ దారుణం ఒక్కరితో సాధ్యం కాదని.. ముగ్గురు, నలుగురు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. పాస్పుమార్టం

నివేదికలో పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ కేసులో ప్రధాన నిందితుడ్డి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. అయితే అటువంటిదేమీ లేదని పోలీసు అధికారులు కొట్టిపడేస్తున్నారు. ఈ హత్యపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని, నిందితుల్ని గుర్తించి త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ మలికా గార్గ్ చెప్పారు.

కాశిరెడ్డి కోసం విస్తృత గాలింపు...

జిల్లెళ్లపాడు గ్రామ సమీపంలో చోటుచేసుకున్న హత్యాదంతంపై పోలీసు అధికారులు ఆరా తీశారు. సంఘటనా స్థలాన్ని అదనపున శిక్షణ ఎస్పీ శ్రీధర్, డీఎస్పీ రామరాజు, సీఐ కె.శ్రీనివాసరావు పరిశీలించారు. హత్యకు గల కారణాలపై ఎస్సై మహేష్ కుమార్‌తో మాట్లాడారు. ఒంగోలు నుంచి డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. పోలీసు జాగిలం రాధ మృతదేహం పడి ఉన్న చోటు నుంచి కనిగిరి వైపు వెళ్లడాన్ని గుర్తించారు. నిందితుడు కాశిరెడ్డి కోసం బెంగళూరు తదితర ప్రాంతాలకు బృందాలను పంపారు. కనిగిరి నుంచి బెంగళూరు వరకు ఉన్న చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టారు.

విధ్వంసానికి గురైన హిరోషిమా నగరం జి7 దేశాల సదస్సుకు ఆతిథ్యం



మానవ చరిత్రలో తొలిసారి అణుబాంబు తీవ్రతను చవిచూసిన నగరంగా హిరోషిమా చరిత్రలో నిలిచిపోయింది. రెండో ప్రపంచ యుద్ధంలో ఈ అణుబాంబుల విధ్వంసానికి వేల మందిని కోల్పోవడంతోపాటు దశాబ్దాల పాటు జపాన్ పొరుల మౌనవేదనకు మారుపేరుగా నిలిచిందీ నగరం. లక్షల కుటుంబాల్లో విషాదగాథకు సాక్ష్యంగా నిలిచిన ఆ ప్రదేశమే ఇప్పుడు అగ్రదేశాల సదస్సు (జి7)కు వేదికయ్యింది. ఈ తరుణంలో 1945లో హిరోషిమాపై అణుబాంబు దాడి జరిగిన విషయాన్ని ఓసారి గుర్తుచేసుకుందే..!

రెండో ప్రపంచ యుద్ధకాలంలో జపాన్‌లోని హిరోషిమా నగరంపై తొలిసారి అణుదాడి చేసింది. 1945ఆగస్టు 6న అమెరికా ఈ దాడి జరిపింది. అనంతరం మరో మూడు రోజులకు (ఆగస్టు 9) నాగసాకి నగరంపై రెండో అణుదాడి జరిగింది. అగ్రరాజ్యం అగ్రహానికి గురైన హిరోషిమా, నాగసాకిలపై ఈ దాడులతో రెండో ప్రపంచ యుద్ధానికి తెరపడింది! చుట్టూ కొండలు.. మధ్యలో చదునైన ప్రదేశంలో హిరోషిమా నగరం ఉంది. తాము తయారు చేసిన అణ్వాయుధాన్ని పరీక్షించడంతోపాటు భారీ నష్టాన్ని కలిగించడమే అమెరికా లక్ష్యం. అణ్వాయుధాన్ని సరైన ఎత్తులో ప్రయోగిస్తే.. నగరం మొత్తం నాశనం అవుతుందనే ఉద్దేశంతోనే ఆ ప్రదేశాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

'లిటిల్ బాయ్'తో..

అమెరికా తయారు చేసిన ఆ అణ్వాయుధానికి 'లిటిల్ బాయ్' అని నిక్‌నేమ్ పెట్టారు. అమెరికా వాయుసేనకు చెందిన పైలట్ పాల్ టిబ్బెట్ దాని ప్రయోగానికి సిద్ధమయ్యారు. బోయింగ్ బీ-29 బాంబర్ విమానం 'ఎనోలా గే'ని నడిపించిన ఆయన.. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8.15 నిమిషాలకు హిరోషిమా నగరంపై ఆ అణుబాంబును జారవిడిచారు. ఈ క్రమంలోనే 15 కిలోటన్నుల టీఎన్‌టీ శక్తిని విడుదల చేస్తూ 'లిటిల్‌బాయ్' పేలిపోయింది. అక్కడ అధుపరితల ఉష్ణోగ్రతలు సుమారు నాలుగు వేల డిగ్రీల సెల్సియస్‌కు చేరినట్లు అంచనా. ఆ భారీ అణ్వాయుధం దెబ్బకు 70శాతం భవనాలు ధ్వంసమయ్యాయి. వాటి నుంచి వెలువడిన రేడియేషన్ ప్రభావం దశాబ్దాల పాటు ఆ నగరాన్ని వెంటాడింది. దాడి చేసిన 16 గంటల తర్వాత అది అణ్వాయుధమని అమెరికా ప్రకటించింది.

'ఫ్యాట్‌మ్యాన్' రూపంలో..

హిరోషిమాపై దాడి నుంచి తేరుకోకముందే.. ఆగస్టు 9న నాగసాకి నగరంపై 'ఫ్యాట్‌మ్యాన్'ను అమెరికా ప్రయోగించింది. ఫ్యాట్‌మ్యాన్ అనేది మరో అణుబాంబుకు పెట్టిన పేరు. లిటిల్ బాయ్ కంటే ఇది మరింత శక్తిమంతమైనది. అయినప్పటికీ కొంత తక్కువ విధ్వంసాన్ని సృష్టించింది. నాగసాకి నగరం చదునుగా కాకుండా, ఎత్తుపల్లాలుగా ఉండటంతో తక్కువ నష్టం వాటిల్లినట్లు చెబుతారు. ఇలా ఈ రెండు నగరాలపై జరిగిన అణుదాడిలో సుమారు మొత్తంగా 1.10 లక్షల నుంచి 2.10లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. హిరోషిమాలో సేలుడు సంభవించిన వెంటనే 80వేల మంది మృత్యువాతపడగా.. రేడియేషన్ దాటికి వేల మంది జీవచ్ఛవాలుగా మారారు. ఆ మారణహోమం నుంచి బతికి బయటపడిన వారు కూడా కొన్నేళ్ల తర్వాత క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడ్డారు. ఆ దుర్ఘటన జరిగి 77 ఏళ్లు పూర్తైనప్పటికీ.. నాటి చేదు జ్ఞాపకాల నుంచి జపాన్ మాత్రం పూర్తిగా బయటపడలేదు.

అమెరికా ఏం చేసింది..?

రెండో ప్రపంచయుద్ధం సమయంలో మాన్‌హాటన్ ప్రాజెక్టు పేరుతో అణ్వాయుధ సాంకేతికతను అమెరికా రహస్యంగా అభివృద్ధి చేసింది. బాంబు రూపకర్తల్లో ఒకరైన రాబర్ట్ ఒపెన్‌హైమెర్.. 1945 జులైలో దీనిని పరీక్షించారు. అనంతరం నెల తిరగకముందే.. ఈ 'లిటిల్ బాయ్'ను ఆగస్టు 6న హిరోషిమాపై ప్రయోగించారు. మరుసటి బాంబును ఆగస్టు 9న నాగసాకిపై వేశారు. హిరోషిమాలో 70శాతం భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలకు అస్కారం లేకుండా పోయింది. ముఖ్యంగా నగరంలోని ఆస్పత్రులతో పాటు 90శాతం మంది వైద్యులు, నర్సులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా.

జపాన్ నగరాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ దాడుల అనంతరం అణ్వాయుధాల వినియోగంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చ జరిగింది. ఆ ఘటన తర్వాత ఎన్నో దేశాలు అణ్వాయుధాలను భారీగా సమకూర్చుకొన్నాయి. ఎన్నోసార్లు అణ్వాయుధాల ప్రయోగాన్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డాయి. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏ దేశం కూడా వాటిని ఉపయోగించలేదు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం సందర్భంగా అణ్వాయుధాల ప్రయోగంపై మరోసారి చర్చ జరుగుతోన్న వేళ.. తీవ్ర విషాదాన్ని చవిచూసిన హిరోషిమా నగరం చేదు జ్ఞాపకాలతో అగ్రరాజ్యాల సదస్సు (జి7)కు వేదికగా మారింది. మూడు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది.

అనకాపల్లిలో చంద్రబాబు గో బ్యాక్ అంటూ వైఎస్ఆర్సిపి నిరసన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నెహ్రూ జంక్షన్లో గోబ్యాక్ చంద్రబాబు నాయుడు గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల కోసం ఇస్తున్న సెంటు భూమి శవాలను పూడ్చడానికి సరిపోదని ఎద్దేవా చేసినందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు తెలిపారు. వైకాపా శ్రేణులు నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి శుక్రవారం అనకాపల్లి పరిధిలో వస్తున్న చంద్రబాబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను



కించపరిచేలా. ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూటిడిపి నేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసన తెలుపుతున్నట్టు జానకిరామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైకాపా నాయకులు జాజుల రమేష్, పలక రవి, మల్ల బుల్లిబాబు, శ్రీధర్ రాజు గున్నయ్య నాయుడు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ పరిశోధకురాలికి యోగ శిరోమణి పురస్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ విభాగం పరిశోధకురాలు చిట్టూరి శ్రావణి ప్రతిష్ఠాత్మక యోగా శిరోమణి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా శ్రావణిని ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. నెల రోజులు పాటు ఉత్తరకాశీలో యోగ వేదాంత ఫౌన్డేషన్ అకాడమి, శివానంద యోగ వేదాంత ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని కఠోర యోగ శిక్షణ పొందారు. యోగాకు విస్తృత ప్రాచుర్యం తీసుకురావడానికి చిట్టూరి శ్రావణి చేస్తున్న కృషిని గుర్తిస్తూ శివానంద యోగ వేదాంత ఆశ్రమం యోగ శిరోమణి పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, చిట్టూరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు సృష్టించాలని ముందుకెళ్లి.. కలనెరవేరకుండానే భారతీయ మహిళ మృతి

కాఠ్‌మాండూ : 59 ఏళ్ల వయస్సులో గుండెకు పేస్‌మేకర్‌తో అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలనుకున్న ఓ భారతీయ మహిళ ఆశలు మధ్యలోనే అవిరయ్యాయి. ఆరోగ్యం సహకరించక మధ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. దాంతో పేస్‌మేకర్‌తో ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి ఆసియా మహిళగా రికార్డు సాధించాలన్న ఆమె కల నెరవేరలేదు.

నుజానే లియోపోల్డిన జీనస్ స్వదేశం భారత్. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతోన్న ఆమెకు వైద్యులు పేస్‌మేకర్ అమర్చారు. అయితే, ఎవరెస్ట్ అధిరోహించాలని, పేస్‌మేకర్ ధరించి ఆ శిఖరాన్ని చేరుకున్న తొలి ఆసియా మహిళగా రికార్డు సాధించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకు తగ్గట్టే ప్రాణాలు లెక్కచేయకుండా సిద్ధమయ్యారు. అయితే బేస్‌క్యాంపు వద్ద సాధారణ అభ్యాసాల్లో ఆమె కనీసవేగాన్ని అందుకోలేక ఇబ్బంది పడటం, అలాగే అధిరోహణకు కష్టపడటం చూసిన సిబ్బంది.. ఇక ముందుకెళ్లొద్దని వారించారు. కానీ, వారి మాటలు వినేందుకు ఆమె నిరాకరించారు. తాను అన్నింటికి అనుమతులు తెచ్చుకున్నానని, వెనక్కు వెళ్లనని చెప్పేశారు.

నిర్వాహకుల్లో ఒకరైన డెండి షేర్పా మాట్లాడుతూ.. 'ఎదురోజుల క్రితమే ఆగిపోవాలని ఆమెను హెచ్చరించాం. కానీ, నుజానే మాత్రం ముందుకువెళ్లాలనే నిర్ణయించుకున్నారు. ముందుకు వెళ్లడానికి అవసరమైన కనీస ప్రమాణాలను అందుకోలేకపోయారు. 250 మీటర్ల దూరం చేరుకోవడానికి ఆమెకు ఐదు గంటలు పట్టింది. మామూలుగా అయితే క్లైంబర్లు ఆ దూరాన్ని 15 నుంచి 20 నిమిషాల్లో చేరుకుంటారు. మూడు ప్రయత్నాల్లోనూ ఆమె వెనకబడిపోయారు. బేస్‌క్యాంప్ నుంచి 5,800 మీటర్ల ఎత్తుకు చేరిన తర్వాత ఆమె ఆరోగ్యం సహకరించడం లేదని గుర్తించి, బలవంతంగా ఆసుపత్రికి తరలించాం. నేపాల్‌లోని లుక్లా ప్రాంతంలోని ఆసుపత్రిలో చేర్పించాం'అని చెప్పారు. అయితే, ఆమె చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. దీనిపై ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు నేపాల్ పర్యాటక విభాగం డైరెక్టర్ యువరాజ్ ఖటివాడా తెలిపారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందినట్లు తెలిపారు.

ఈ నెల 24 నుండి ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలు

విజయనగరం, మే 19 : ఈ నెల 24 నుండి ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని డి.ఆర్ .ఓ గణపతి రావు తెలిపారు. అందుకు సంబంధించి ఏర్పాట్ల పై అయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. థియరీ పరీక్షలు ఈ నెల 24 నుండి జూన్ 1 వరకు ఉదయం 9 గంటల నుండి 12 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 5 నుండి 9 వరకు ఉదయం 9 గంటల నుండి 12 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు జరుగుతాయని అన్నారు.

ఈ పరీక్షలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీస్ బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని, పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని ఆయా అధికారులకు ఆదేశించారు. ఆర్.టి.సి బస్సు లను పరీక్షా వేళల్లో విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా నడపాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఏ.ఎన్.ఎం తో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ లను, ప్రథమ చికిత్సా శిబిరాన్ని పరీక్షల కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ప్రశ్న పత్రాల పంపిణీ, సమయపాలన తదితర అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా క్లుప్తంగా తనిఖీలు చేయాలన్నారు. ఈ సమావేశం లో ఆర్.టి.సి , పోలీస్, విద్యా శాఖ, ఆర్.డి.ఓ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు,

భారత్‌లో ఇంటర్నెట్ వేగం పెరిగిందండోయ్..!

ఇండియాలో జియో కారణంగా ఇంటర్నెట్ వినియోగం విపరీతంగా పెరిగింది. ఒకప్పుడు ఉచితంగా ఇంటర్నెట్ ను అందించిన జియో ఇప్పుడు భారీ మొత్తంలో చార్జీలు వసూళ్లు చేస్తోంది. అయినా కూడా దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య విపరీతంగా పెరిగింది.

ఇంతగా భారతలంలో ఇంటర్నెట్ వినియోగం ఉన్నా కూడా స్పీడ్ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలతో పోల్చితే 60వ స్థానంలో నిలిచింది. నెదర్లాండ్స్ లో అత్యధిక నెట్ స్పీడ్ ఉంటుందని తాజా అధ్యయనంలో వెల్లడి అయ్యింది.

మొబైల్ ఇంటర్నెట్ విభాగంలో 36.35 ఎంబీపీఎస్ స్పీడ్ తో భారత్ 60వ స్థానంలో నిలిచింది. మార్చి నెలలో విడుదల చేసిన రేటింగ్ లో భారత్ 64వ ర్యాంక్ లో నిలిచిన విషయం తెల్సిందే.

ఇక ఫిక్స్ బ్రాండ్ బ్యాండ్ విభాగంలో 51.12 ఎంబీపీఎస్ తో 83వ స్థానంలో ఇండియా నిలిచింది. మార్చి తో పోల్చితే ఈ విభాగంలో ఒక్క స్థానం ఎగబాకింది.

మొత్తం 138 దేశాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలకు సంబంధించి ర్యాంకింగ్స్ ఇవ్వగా యెమన్ దేశంలో 3.38 ఎంబీపీఎస్.. అఫ్ఘానిస్తాన్ లో 4.46 ఎంబీపీఎస్.. క్యూబా లో 4.48 ఎంబీపీఎస్ దేశాలు అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి. ఆ దేశాలతో పోల్చితే ఇండియాలో ఇంటర్నెట్ వేగం విషయంలో చాలా ఉత్తమంగా చెప్పుకోవచ్చు.

100 ఎంబీపీఎస్ కంటే ఎక్కువ మొబైల్ డేటాను అందిస్తున్న దేశాలు కేవలం పది మాత్రమే ఉన్నాయి. బ్రాడ్ బ్యాండ్ లో 100 ఎంబీపీఎస్ స్పీడ్ ఉన్న దేశాలు 33 ఉన్నాయి. రెండు విభాగాల్లో కూడా ఇండియా కనిపించడం లేదు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం పరిషత్ కార్యాలయం ఎంపీపీ అధ్యక్షత శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హాసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

యూపీ పాలనపై యోగీ ముద్ర

గోరఖ్ పూర్, వారణాసికి కీలక ఆఫీసుల తరలింపు

యూపీలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత సీఎం యోగీ ఆదిత్యనాథ్ పాలనలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా తాజాగ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే ప్రభుత్వ సేవల కార్యాలయాల్ని గోరఖ్ పూర్, వారణాసికి తరలించాలని యోగీ నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ సేవలకు సంబంధించిన అన్ని ప్రధాన కార్యాలయాలను గోరఖ్‌పూర్, వారణాసిలోని సమీకృత డిజనల్ కార్యాలయ సముదాయాలకు మార్చాలని అధికారులను ఆదేశించారు. రెండు జిల్లాల్లో కార్యాలయాల సముదాయాల నిర్మాణ పురోగతిని సమీక్షించిన సందర్భంగా ఆదిత్యనాథ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

యూపీ సర్కార్ నిర్వహించే సచివాలయాల మాదిరిగానే డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో కూడా ఈ కాంప్లెక్స్‌ల అభివృద్ధి చేయాలని ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు.

వారణాసి, గోరఖ్‌పూర్ డెవలప్‌మెంట్ అథారిటీ నిర్మాణ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని, తమ ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సీఎం యోగీ ఆదిత్యనాథ్ అధికారుల్ని కోరారు. సమీకృత కార్యాలయాల్లో ఆడిటోరియం, వీడియో కాన్ఫరెన్స్ రూమ్, పార్కింగ్ వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, పేపర్ లెస్ వర్కింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ప్రజలు ఇకపై వారి సంబంధిత పనుల కోసం వివిధ కార్యాలయాలకు వెళ్లే అసౌకర్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం లేదని యోగీ తెలిపారు.

వీటికి ఆదనంగా ఇంటిగ్రేటెడ్ కార్యాలయ ఆవరణలు వివిధ కార్యాలయాల మధ్య మెరుగైన సమన్వయం, సహకారాన్ని సులభతరం చేస్తాయని యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. మరోవైపు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లోపు యూపీలో పాలనను పరుగులు తీయించడం ద్వారా ఓటర్లను ఆకర్షించాలని యోగీ పట్టుదలగా కనిపిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజా ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

రవాణా వాహనాలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన రోడ్ ట్యాక్స్ ఉపసంహరించుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రవాణా వాహనాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భారీగా పెంచిన రోడ్ ట్యాక్స్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం కాకినాడ రవాణా శాఖ కార్యాలయం వద్ద సిఐటియు ట్రాన్స్ పోర్ట్ సంఘాలు ఆందోళన చేపట్టాయి.

ఈ సందర్భంగా కాకినాడ టాటా మ్యాజిక్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాలిశెట్టి శ్రీనివాస్, పి. రాజా రమేష్ లు మాట్లాడుతూ రవాణా వాహనాల ద్వారా వ్యాపారం ప్రస్తుతం అంతంతమాత్రంగానే ఉందన్నారు. కోవిడ్ తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుని వాహనాలు నడుపుతున్నామని తెలిపారు. ఒకప్రక్క ఫైనాన్స్ లు కడుతూ, పెరిగిన ఆయిల్ ధరలు భరిస్తూ, ఇప్పటికే ఉన్న ట్యాక్స్ చెల్లించడానికే చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అలాగే ప్రక్క రాష్ట్రాల్లో వందల రూపాయలు గా ఉన్న గ్రీన్ ట్యాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. మరొక ప్రక్క రోడ్డు బాగాలేక వాహనాలు నిరంతరం రిపేర్ కి వచ్చి అదనపు ఖర్చులు భరిస్తున్నామన్నారు. ఈ సమయంలో మరలా 25 నుండి 30 శాతం రోడ్ ట్యాక్స్ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సమంజసంగా లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం పెంచిన ట్యాక్స్ ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో మరింత విస్తృతంగా ఆందోళన చేపడతామన్నారు. సిఐటియు ట్రాన్స్ పోర్ట్ కన్వీనర్ కె. సత్తిబాబు, టాటా మ్యాజిక్ పెద్దాపురం యూనియన్ అధ్యక్షుడు ... పిఠాపురం యూనియన్ అధ్యక్షుడు అంజిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ జీవనం సక్రమంగా సాగాలంటే ప్రభుత్వం తమ గురించి ఆలోచించాలన్నారు. ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోల్ డీజల్ లను జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకురావాలన్నారు.

అనంతరం ఆర్.టి.ఓ. సాయిప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఆయన ప్రభుత్వానికి రాస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ కుమార్, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు తో పాటు కత్తిపూడి అధ్యక్షుడు రాజేష్, ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ భాష, రాము, మూర్తి, రమణ, బాబి, శేషు, సురేష్, వీరబాబు, బుజ్జి, రెడ్డి, కృష్ణ, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు..

నెలాఖరులోగా సీఎం చేతుల మీదుగా ఇళ్లే పట్టాల పంపిణీ

ఏపీలో ప్రస్తుతం అమరావతి కేంద్రంగా రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా వచ్చే ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకుని వైసీపీ సర్కార్ ఇళ్కడి ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం, వాటిపై స్థానిక రైతుల అభ్యంతరాలతో వివక్షాలు కూడా జట్టు కట్టడంతో రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా తమ తుది తీర్పులకు లోబడి ఇళ్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సని తేల్చేశాయి. దీంతో ప్రభుత్వం ఇవాళ మరింత స్పీడు పెంచింది.

అమరావతిలోని ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ఇప్పటికే సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చేశారు. దీంతో వారు కూడా ఈ నెలాఖరులో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం ఇళ్కడి స్థలాల్ల దాదాపు రూ.20 కోట్లు పెట్టి చదును చేసే పనిలో ఉన్నారు. అలాగే పట్టాల పంపిణీ రోజే మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అమరావతి ఆర్-5 జోన్‌లో ఇళ్ల పట్టాలు ఇచ్చిన రోజే ఇళ్ల నిర్మాణానికి కూడా శంఖుస్థాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్రం తరపున కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఆర్-5 జోన్?లో మొత్తం 47,017 ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రానికి ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఆర్-5 జోన్?లో 51,392 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

వీటిలో ఇళ్లు కట్టుకోగలిగే వారి కోసం స్థలాలు కేటాయించి, మిగతా వాటిలో తామే ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం సహకరించాలనికేంద్రాన్ని కోరింది. సీఆర్డీఏ పరిధిలో సీఓ?వాల్ బెర్నాలజీతో ఇళ్లు కట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చినప్పుడే మంజూరు పత్రాలూ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇళ్ల స్థలాల లేఅవుట్లు అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయించిన సీఆర్డీఏ.. లేఅవుట్ల అభివృద్ధికి ఇప్పటికే రూ.20 కోట్లు ఖర్చు చేసింది.

మామిడి మార్కెటింగ్‌పై ఆరా తీసిన జేసీ

విజయనగరం: జామి మండలంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మామిడి మార్కెటింగ్‌పై ఆరా తీశారు. మండలంలోని పలు యూనిట్లను ఆయన తనిఖీ చేశారు. ముందుగా అన్నంరాజు పేటలో ఏంపిఎఫ్‌సి గొడౌన్ ను జెసి పరిశీలించారు. అక్కడ జరిగే కార్యకలాపాలను తెలుసుకున్నారు. లొట్లపల్లిలోని రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. మామిడి రైతులతో భేటీ అయ్యారు. మామిడి మార్కెటింగ్‌పై ఆరా తీశారు. ఇక్కడినుంచి ఢిల్లీ, వారణాశి, కలకత్తా, రాయ్‌పూర్ తదితర ప్రాంతాలకు మామిడిని ఎగుమతి చేస్తున్నట్లు రైతులు తెలిపారు. తక్కువ స్థలంలో ఎక్కువ పంట దిగుబడినిచ్చే అధిక సాంద్రత మామిడి

మొక్కలను ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి సూచించారు. వారి విజ్ఞప్తిని పరి శీలిస్తామని జెసి హామీ ఇచ్చారు. మామి డి పంటపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు జెసి సూచించారు.

అలమండలో మామిడి తాండ్ర తయారీ యూనిట్లను జెసి పరిశీలించారు. తాండ్ర ఉత్పత్తిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడి సోలార్ కోల్డ్ స్టోరేజ్‌ను సందర్శించారు. నిల్వ సామర్థ్యంపై ప్రశ్నించారు. జామి మండల కేంద్రంలో ఏపిఎఫ్‌పిఎంఈ పథకం క్రింద ఏర్పాటు చేసిన ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌ను జెసి సందర్శించారు. ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలను తెలుసుకున్నారు. ఏపిఎఇపి పథకం ద్వారా డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడరీ యూనిట్‌ను పరిశీలించారు. యూనిట్ పనితీరు, అదాయ వ్యయాలపై జెసి ఆరా తీశారు.

ఈ పర్యటనలో ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎవిఎస్‌వి జమదగ్ని, మార్కెటింగ్ ఎడి శ్యామ్‌కుమార్, ఉద్యాన అధికారి టి.అనిత, తాశిల్దార్ హేమంతకుమార్, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం వర్ధంతి (మే 20)

'టంగుటూరి ప్రకాశం' వంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు . మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనొంచి 'ఆంధ్రకేసరి' అని పేరు పొందినవారు .

టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు .

ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు . ఆ తరువాత కొద్ది కాలంపాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు . వృత్తిలో బాగా పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు . తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్ష ల యారు .1904లో ఇంగ్లాండు వెళ్ళారు . 1907లో, లండనులో ప్రశంసాప్రతంతో బారిష్టరు కోర్సు పూర్తిచేసుకొని భారతదేశం తిరిగి వచ్చాక, మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు . లాభదాయకమైన న్యాయవాద వృత్తిని పదిలి ఇంగ్లీషు,తెలుగు, తమిళ భాషలలో ఏకకాలమున విడుదలవుతున్న స్వరాజ్య పత్రికకు సంపాదకత్వం చేపట్టారు . 1921 డిసెంబర్ లో జరిగిన అహమ్మదాబాదు సదస్సులో కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. 1922లో సహాయనిరాకరణోద్యమం సందర్భంగా గుంటూరులో 30,000 మంది స్వచ్ఛందకులతో ఒక ప్రదర్శనను నిర్వహించారు .1926లో కేంద్ర శాసనసభకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు. అక్కడ విఠల్‌భాయి పటేల్, మదన్ మోహన్ మాలవ్యా, జిన్నా, జి.డి.బిర్లా వంటి జాతీయ నాయకులు వీరి సహచరులు.

1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు . 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించారు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చుమని నవాలు చేసారు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారు.

1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పుడు, రాజాజి మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రి అయ్యారు . ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు .1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలల పాటు ఆ పదవిలో కొనసాగారు . ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు . స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు .

1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనుండకు ప్రకాశాన్ని అరెస్టు చేసి మూడు సంవత్సరాలు జైల్లో పెట్టారు. 1945లో జైలునుండి విడుదలైన తర్వాత, ప్రజలకు చేరువకావటానికి దక్షిణ భారతదేశమంతా పర్యటించారు. 1946లో కాంగ్రెసు పార్టీ తిరిగి మద్రాసు ప్రెసిడెన్సీలో పోటీచేసి గెలిచింది. ఈ తరుణంలో 1946 ఏప్రిల్ 30 న ప్రకాశం మద్రాసు ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు. ఈయనతో పాటు తమిళ నాయకుడైన కె.కామరాజ్, జాతీయ నాయకులైన గాంధీ, నెహ్రూల అభ్యర్థి అయిన రాజాజి ముఖ్యమంత్రి అవటాన్ని వ్యతిరేకించారు. అయితే, పార్టీలోని వివిధ వర్గాల విభిన్న అభిమతాలకు అనుగుణంగా పనిచేయలేక ప్రకాశం ప్రభుత్వం కేవలం 11 నెలలే మనగలిగింది.

1952లో ప్రజాపార్టీని స్థాపించి అధికారములో ఉన్న కాంగ్రెసు పార్టీ మంత్రులందరూ ఎన్నికలలో ఓడిపోయేట్టు చేశారు. అయితే ప్రజాపార్టీకి సొంతగా అధికారానికి వచ్చే మద్దతు చేకూరక పోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అయితే బలనిరూపణకు ముందే ఈ సంకీర్ణం కూలిపోయింది.

అంతలో 1952 డిసెంబర్లో పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మరణించటంతో ఉద్యమం తీవ్రతరమైంది. ఉద్యమ ఫలితంగా 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులయ్యారు. ఆయన పాలన కాలంలో ప్రముఖ సంఘటనలెన్నో జరిగాయి. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవాన 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నది పై బారేజ నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. కమ్యూనిష్టులు ఈయన పాలనను వ్యతిరేకించటం, సోషలిస్టులు మద్దతు ఉపసంహరించటం వలన ముఖ్యమంత్రి అయిన 14 నెలలకే అవిశ్వాస తీర్మానంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది.

1955లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించే సమయానికి ప్రకాశం క్రియాశీల రాజకీయాలనుండి విరమించుకున్నారు . 1956, నవంబర్ 1న అప్పటి హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతం, ఆంధ్ర రాష్ట్రంలో కలిసిపోయి ఆంధ్ర ప్రదేశ్ అవతరించింది. ప్రకాశం అనుయాయి అయిన నీలం సంజీవరెడ్డి సమైక్య రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయినారు . రాజకీయాలనుండి వైదొలిగినా, ప్రకాశం చురుకుగా రాష్ట్రమంతటా పర్యటించారు . అలాంటి ఒక ఒంగోలు పర్యటనలో పడడెబ్బకు గురై, నీరసించి హైదరాబాదులో ఆసుపత్రిలో చేర్పించబడ్డారు . అక్కడే ప్రకాశం 1957, మే 20న పరమపదించారు. ఆయన ఆత్మకథ "నా జీవిత యాత్ర పేరిట నాలుగు భాగాల పుస్తకంగా విడుదల అయింది. ఇందులో మూడు భాగాలను ఆయన వ్రాయగా, నాలుగో భాగం మాత్రం తెన్నేటి విశ్వనాథం వ్రాసారు. దీనిలో స్వాతంత్ర్యోద్యమ నాయకుల మనస్తత్వాలు, అప్పటి ప్రజల స్థితిగతులు వివరించబడినవి. తెలుగు సమితి హైదరాబాదు ఆగష్టు 2006 లో ప్రచురించింది. ఈ పుస్తకం హిందీ లోకి కూడా అనువదించబడింది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్,
ప్రధానోపాధ్యాయులు
తాళ్లపూడి. 9490833108

విశాఖ నగరంలో జరగనున్న సినీ సంగీత విభావరులు

1. తన్నయి క్రియేషన్స్ (బిఎస్ చంద్ర శేఖర్)
అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు.
తేది 20-05-2024, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

2. ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ (అడవి రాజు)
ప్రతిభా సేవా పురస్కారాలు
తేది 21-05-2023, ఉదయం 10 గం. లకు పౌర గ్రంధాలయంలో.

3. నటరత్న కల్చరల్ అసోసియేషన్ (భయ్యా శ్రీనివాస్)
లైవ్ ఆర్కెస్ట్రా.
నందమూరి చిత్ర గీతాలు.
తేది 21-05-2023, పౌర గ్రంధాలయం.

4. భూషణ్ బ్రదర్స్ (ఫణిభూషణ్)
భూషణ్ బ్రదర్స్ 31 వ వార్షికోత్సవాలు.
తేది 23-05-2023, పౌర గ్రంధాలయం.

5. గీత్ మాల ఎంటర్టైన్మెంట్స్ (లక్షణ్)
ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 24-05-2023, పౌర గ్రంధాలయం.

6. పాటే మీ మా ప్రాణం (నాగులపల్లి)
ఎన్టీఆర్ చిత్ర గీతాలు
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 26-05-2023, పౌర గ్రంధాలయం.

7. దేవీ సుస్వరాలు (లాయర్ శ్రీదేవి)
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 27-05-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

8. దాసరి కల్చరల్ అకాడమి & విశాఖ రత్న కళా పరిషత్ (పి.ఏ భాస్కరరావు)
ఎన్ టీ ఆర్ శత జయంతి ఉత్సవాలు.
తేది 28-05-2023, ఉ. 9-30 నుండి మ.2 వరకు.
వేదిక: పౌర గ్రంధాలయం.

9. రాగమయి సంస్థ
(కందర్ప రాధ)
ఎన్టీఆర్ జయంతి వారి హిట్స్
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 28-05-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం..

10. విశాఖ సంగీత సాగర్ (గంటి నాగేశ్వర రావు)
ట్రాక్ ఆర్కెస్ట్రా.
తేది 29-05-2023, పౌర గ్రంధాలయం.

11. ఎం టీ ఆర్ సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 30-05-2023 అల్లూరి విజ్ఞాన కేంద్రం

12. పల్లవి మ్యూజిక్ (పల్లా బాబ్జి)
సూపర్ స్టార్ కృష్ణ జయంతి హిట్స్.
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది: 31-05-2023, పౌర గ్రంధాలయం.

13. మెలోడీ క్రియేటర్స్ (సి.హెచ్.వి సత్యనారాయణ)
డా. ఎస్పీ బాలు జయంతి.. హిట్స్
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది: 04-06-2023, కళా భారతి.

14. ఘంటసాల సుమ సుమధుర స్వరాలు (పిబి భాస్)
ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 09-06-2023, పౌర గ్రంధాలయం.

15. స్వర మాలిక (ఆంజనేయ రెడ్డి)
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 10-06-2023, పౌర గ్రంధాలయం.

16. రాగమయి (కందర్ప రాధ)
ప్రత్యేక సినీ సంగీత విభావరి
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 11-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

17. శ్రీ శివసాయి కల్చరల్ సంస్థ (వి.ఎం. గోపాలరావు)
శివసాయి 16 వ సంగీత విభావరి.
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 15- 06-2023, పౌర గ్రంధాలయం.

18. మెలోడీ క్రియేటర్స్ (సి.హెచ్.వి సత్యనారాయణ)
ఎన్టీఆర్ జయంతి సందర్భంగా
ఎన్టీఆర్, బాలకృష్ణ హిట్స్
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 17-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం.

19. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (చెన్నా తిరుమలరావు
లైవ్ ఆర్కెస్ట్రా.
తేది 18-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

20. ప్రముఖ సంఘ సేవకులు సోమరాజు గారి జన్మదిన వేడుకలు
సినీ సంగీత విభావరి
మెలోడీ సత్యనారాయణ నిర్వహణలో..
తేది 23-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

21. రాగమయి సంస్థ (కందర్ప రాధ)
హిందీ మెలోడీస్
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 24-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

22. గీత్ సంగీత్ (మహ్మద్ భాస్)
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 25-06-2023, పౌర గ్రంధాలయం.

23. సాయి ప్రియ రాగ ప్రభ (సూర్యప్రభ)
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 29-06-2023, పౌర గ్రంధాలయం.

24. శ్రీదేవి మహానటి (జెఎంఆర్ నెహ్రూ)
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 08-07-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

25. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
ఎం. త్రినాథరావు గారి పుట్టినరోజు
తేది 30-06-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

26. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం.త్రినాథ్)
పాత కొత్త చిత్ర గీతాలు.
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 30-07-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

27. ఘంటసాల స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ (చెన్నా తిరుమలరావు)
జానాదీ చిత్ర గీతాలు లైవ్ ఆర్కెస్ట్రా
తేది: 09-08-2023, పౌర గ్రంధాలయం.

28. మను పల్లా గారి జన్మదినం
కల్చరల్ న్యూ బ్యానర్ రిలీజ్
సినీ సంగీత విభావరి
లైవ్ ఆర్కెస్ట్రా
తేది 10-08-2023, పౌర గ్రంధాలయం.

29. శృతిలయ (ప్రభాకర్)
శృతిలయవార్షికోత్సవ సంబరాలు
తేది 13-08-2023, అల్లూరి ఆడిటోరియం.

30. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ(ఎం. త్రినాథ్)
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 27-08-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

31. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 24-09-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

32. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 29-10-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

33. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
స్టూడియో ట్రాక్ ఆర్కెస్ట్రా
తేది 26-11-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

34. ఎం.టీ.ఆర్. సినీ సొసైటీ (ఎం. త్రినాథ్)
కొత్త సంవత్సర వేడుకలు)
తేది 31-12-2023, అల్లూరి విజ్ఞాన కేంద్రం.

Lawsons bay colony New/old flats for sale

NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.

Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

R. Srinivas 7981954707 9492245242
Shreyansh
BUILD CARE SOLUTIONS
WATER PROOFING WORKS
Pressure Grouting
Terrace Water Proofing
Epoxy Works
Anchoring Works
Bath Room Groutings
Pest Controls
Painting Works
SUJATHANAGAR, PENDURTHI, VISAKHAPATNAM.

RAMYA GRAND
SERVICE APARTMENT
83097 69408
70323 36399
Address :
Plot No.399, D.No. 10-53,
Near NTR Beach Road
Visalakshi Nagar, Visakhapatnam

ఆహా ఓటీటీ ఇండియన్ ఐడల్లో 'సౌజన్య భాగవతుల' అత్యుత్తమ ప్రతిభ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆహా ఓటీటీలో ప్రసారమవుతున్న ఇండియన్ ఐడల్ సీజన్ 2లో నగరంలోని అక్కయ్యపాలెనికి చెందిన సౌజన్య భాగవతుల అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారు. తన ప్రతిభతో న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకుంటున్న సౌజన్యకు తమ అమూల్యమైన ఓటు వేసి ముందుకు తీసుకెళ్లాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. ఓటింగ్ లైన్స్ శనివారం రాత్రి 8 నుంచి ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటాయి. ఓటు వేసేందుకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ టాబ్ ను క్లిక్ చేయాలి. అనంతరం మొబైల్ నెంబర్ను ఎంటర్ చేసి క్లిక్ చేయగానే ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి, సౌజన్య పేరు పక్కన ఓటు వచ్చే వరకు టచ్ చేసి ఉంచాలి. ఓటు వచ్చిన తరువాత సబ్మిట్ చేసేందుకు డన్ బటన్ నొక్కాలి. ఇలా అందరూ తమ ఓటును సౌజన్యకు వేసి గెలిపించాల్సిందిగా విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు కోరారు. తన గానంతో న్యాయ నిర్ణేతల ప్రశంసలతో పాటు సంగీత ప్రియుల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. సంగీత ప్రియులు తమ అభిమానాన్ని ఓటు ద్వారా చూపించాలన్నారు.

మన విశాఖ మహా నగరానికి చెందిన గాయని సౌజన్య భాగవతులు ఎంతో కష్టపడి, తన ఏడాదిన్నర చిన్న పాపకి దూరంగా ఉంటూ తెలుగు ఇండియన్ ఐడల్ లో పాల్గొని విజయవంతంగా ముందుకు దూసుకుపోతోంది. న్యాయనిర్ణేతలు ప్రశంసలతో ఫైనల్ వరకు చేరింది. ఇదే క్రమంలో ఆమెను ప్రముఖ నేపథ్య గాయని శ్రేయ గోషల్ స్వయంగా మెచ్చుకున్నారు. తెలుగులో సుప్రసిద్ధ గాయకుడు చంద్రబోస్ త్రిబుల్ ఆర్ చిత్రంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'నాటు.. నాటు' పాట ఎంత ప్రభావవంతమైనదో అందరికీ తెలిసిందే. ఆస్కార్ అవార్డుతో పాటు ఎందరో హృదయాలను కొల్లగొట్టిన 'నాటు.. నాటు' పాట రాసిన కలాన్ని బహుమతిగా ఇచ్చారు. ప్రఖ్యాత భారతీయ గాయనీమణులలో ఒకరైన చిత్ర స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. యువరత్న బాలకృష్ణ, సంగీత దర్శకులు ఎస్ఎస్ తమన్ లు సౌజన్య పాటలకు పరవశించి ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతిభావంతురాలైన మంచి గాయకురాలికి మీ వంతుగా సహకారం అందించి గెలిపించాల్సిన అవసరం మనపై ఉంది.

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

STAR Star Health and Allied Insurance Co. Ltd.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar,
Only for out rate or Half Development half Out rate.
3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone,
Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

WANTED DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వాలంటీర్లు అందిస్తున్న సేవలు ఎంతో అభినందించదగ్గ విషయమని వారి సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సేవా అవార్డుల పురస్కారం ప్రవేశం పెట్టడం అభినందించదగ్గ విషయమని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా విజయవాడ లో గ్రామ వార్డు వాలంటీర్ ల సేవలను అభినందిస్తూ వారికి సేవ -మిత్ర, సేవ - రత్న, సేవ వజ్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి , అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శ్రీమతి సత్యవతమ్మ , పాయకరావుపేట శాసన సభ్యుడు గొల్ల బాబురావు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు , జడ్పీటీసీ వైస్ చైర్మన్ బి శెట్టి వరాహ సత్యవతి ,శికింకోట జడ్పీటీసీ శ్రీధర్ రాజు , సంబంధిత అధికారులు, సచివాలయం సిబ్బంది గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

VeVaibhav Enterprises
CONTACT
S R VISHWANATH
9849303562
CCTV SECURITY SURVEILLANCE 24/7
WE HELP PEOPLE TO SECURE THEMSELVES

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

Pressure Pan
3 Litres & 5 Litres
Made of Stainless steel
INDUCTION BASE
Sri Lakshmi metal stores
98 49 11 62 61

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.